ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



సంగారెడ్డి

20

ఆదివారం 20 ఆగస్టు 2017



ఇంటర్వ్యూ



పాఠశాలల్లో డిజిటల్ తరగతుల

నిర్వహణకు చర్యలు

● భక్షి విజయరావు, యునిసెఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్

నారాయణఖేడ్ : పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు యునిసెఫ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కోఆర్డినేటర్ భక్షి విజయరావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ఏ విధంగా నిర్వహిస్తారు ?

పాఠశాలల విద్యార్థులకు ఆయా విషయాలు సులభరీతిలో అర్థంకావడం కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయుల ద్వారా డిజిటల్ పాఠ్యాంశాలను తయారు చేయించి బోధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఇప్పటి వరకు ఎన్ని పాఠ్యాంశాలు తయారు చేశారు ?

ఇప్పటి వరకు అన్ని విషయాల్లో కలిపి 400 వందల డిజిటల్ పాఠ్యాంశాలను తయారు చేయించాం.

మధ్యాహ్న భోజనం పరిశుభ్రతతో అందించేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

మధ్యాహ్న భోజనాన్ని శుచి, శుభ్రతతో పాటు విద్యార్థులకు రుచిగా అందించాలనే ఆలోచనతో మా సంస్థ ద్వారా మధ్యాహ్న భోజనం నిర్వహకులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల పాఠశాలలు ఉన్నాయి. ఇప్పటి వరకు చాలా పాఠశాలల భోజనం నిర్వహకులకు శిక్షణ ఇప్పించాం.

రాష్ట్ర వ్యాప్తంగా ఎంత మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుతోంది ?

రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుంది. భోజనాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు వండి వడ్డించే విధంగా మా సంస్థ అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తుంది.

పరిశుభ్రత కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి?

పరిశుభ్రత లేక పోవడంతోనే విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. అందువల్ల భోజనానికి ముందు తర్వాత చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఆలోచనతో మొదటి దశలో గురుకుల పాఠశాలల విద్యార్థులకు చేతుల శుభ్రతపై అవగాహన కార్యక్రమాలను కల్పిస్తున్నాం.



నారోజు రచించిన పుస్తక ముఖ చిత్రం



రాజమౌళి దంపతులను సన్మానిస్తున్న రచయితలు (ఫైల్)



నారోజు రాజమౌళి

నారోజు..

- 7వేలకు పైగా పద్యాలు రాసిన రాజమౌళి
- చందోబద్ధంగా ఏ అంశంపైనా అయినా రోజుకు వంద పద్యాలు రాయడంలో దిట్ట
- భగవద్గీతను తాత్పర్య సహితంగా తెలుగులోకి అనువదించిన కవి

కవిత్వంలో రారాజు

హుస్నాబాద్ : వచన కవిత్వం సులభంగా రాసే ప్రకియ. ఇందులో స్వేచ్ఛ ఉంటుంది. కాని పద్యం అంత సులువుగా రచించేది కాదు. పద్యం చందోబద్ధంగా ఉండాలి. పద సంపద, శుద్ధత ఉండాలి. కట్టుబాటులో రాయాలి. చివరి పాదం తీసుకుంటే నాలుగు పాదాలు, పద్యం భావం అర్థ యుక్తంగా ఉండాలి. పద్యం సామాన్యుల దగ్గరికి చేరనప్పటికీ అందులో మంచి రమ్యత ఉంటుందంటారు రచయితలు. అందుకే పద్యం శాశ్వతమైనదంటారు. ప్రస్తుతం పద్యాలు రాసే కవులు అరుదు. కాని హుస్నాబాద్ పట్టణంలోని గణేశ్ నగర్‌కు చెందిన నారోజు రాజమౌళి పద్య కవిత్వంలో రారాజుగా నిలుస్తున్నారు. హుస్నాబాద్ మండలం పొట్లపల్లికి చెందిన నారోజు రాజమౌళి హుస్నాబాద్‌లో స్థిరపడ్డారు. చిన్న నాటినుంచే పద్యాలు రాయడం అలవాటుగా మార్చుకున్నారు ఈయన. జెజ్జంకిలో ఏడో తరగతి చదువుతున్న సమయంలో అక్కడి తెలుగు మాస్టర్ రాజమౌళిని ప్రోత్సహించారు. పదో తరగతి నుంచి పద్య కవిత్వంలో కావ్యాలు రాశారు. ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే బీఏ తెలుగు చదివారు. రాజమౌళి ఏకంగా ఏడు వేల పద్యాలు రాశారు. ఏదైనా ఒక అంశం ఇస్తే చందోబద్దంగా ఒకే రోజు వంద పద్యాలు అలవోకగా రాయగలిగే సాహితీవేత్త. పద్యాలే కాదు.. స్టేజీ నాటకాలు, శ్లోకాలు కూడా ఈయన రచించారు. పద్య రచనల్లో ఎన్నో ప్రయోగాలు చేశారు. ఈయన సామాన్యులకు కూడా అర్థమయ్యేలా రచనలు చేశారు. ఎక్కువగా అధ్యాత్మికతకు రచనలకు ప్రాధాన్యత ఇస్తారు ఈయన. అలాగని సామాజిక అంశాలను విస్మరించలేదు. వీటిపై కూడ పద్య ప్రక్రియలోనే రచనలు చేశారు. వాస్తు జ్యోతిష్య శాస్త్రంలో కూడా ఈయనకు ప్రావీణ్యం ఉంది. వేదాల్లో పరిచయం ఉంది. ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాల్లో ప్రావీణ్యం ఉంది. ఎన్నో కావ్యాలకు ముందు మాట రాశారు. పద్యం చివరి పాదం ఇస్తే పద్యమును పూర్తిగా రాసే సమస్యాపూరణ ప్రక్రియలో రాజమౌళి అందే వేసిన చేయి. అందుకే రాజమౌళి రచించిన శ్రీ జానకి రామ శతకంను రాజయోగాశ్రమం (రంజోహి) మఠాధిపతి యం రాచయ్య చదివి...

శ్రీ జానకీరామశతక రచన భవసాగరపు నావ
భవరోగహరమునకు దివ్యగుళిక
సకల జనులకు తెలిసేడి సరళ రచన
నరుని హరునిగజేయు నారోజు రచన..అని ప్రశంసలు కురిపించారు.

రాజమౌళి రచించిన పద్యకావ్యాలు

నారోజు రాజమౌళి రచించిన పద్యాకావ్యాలు దాదాపు పది వరకు ఉన్నాయి. విశ్వనాథ శతకం (ఆటవెలది), పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వర శతకం (సీసపద్యాలు), యోగి మేమన శతకం (కందం), శ్రీమద్భవగద్గీత (తేటగీతులు), శ్రీ జానకీ రామ శతకం (తేటగీతి), విభవసారం (తేటగీతి), వెయ్యి పద్యాల శ్రీరఘువర చరితం (కందం), హనుమాన్ సుప్రభాతం, పొట్లపల్లి స్వయం సుప్రభాతం (శ్లోకాలు), అముద్రితాలు వృక విలాపం, (ఉత్పల మాల), ఉగాదులు, ఉషస్సులు (ఉత్పల మాల), బ్రహ్మంగారి జీవిత చరిత్ర (స్టేజీనాటకం) రాశారు.

పద్యంలో ప్రయోగాలు

సంస్కృతంలో ఉన్న శ్రీమద్భగవద్గీతను తాత్పర్య సహితంగా తేట గీతి పద్యాలతో తెలుగులోకి అనువదించారు రాజమౌళి. రామాయణం, భారతం, భాగవతాల మూలాన్ని మార్చకుండా పద్యాలు రాశారు. రాజమౌళి పద్యాల్లో మకుటాలు కూడా ఉన్నాయి. అవే పదాలు పదేపదే వాడుతూ అర్థాలు మాత్రం వేరే వచ్చే విధంగా పద ప్రయోగం చేస్తారు. రఘువర చరితంలోని 800 పద్యాలు కేవలం 20 రోజుల్లో పూర్తి చేశారు. రోజుకు వంద పద్యాలు అలవోకగా రాయగలరు.

బిరుదులు

రాజమౌళికి పలు సంస్థలు బిరుదులు ప్రధానం చేశాయి. లయన్స్ క్లబ్ వారు కవితా భూషణ, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి స్మారక అవార్డు, హుస్నాబాద్ కవి బృందం అపర వాల్మీకీ బిరుదులు ప్రదానం చేశారు. ఎన్నో సంస్థలు రాజమౌళిని సన్మానించాయి. పెందోట వెంకటేశ్వర్లు రాసిన బ్రహ్మంగారి జీవిత చరిత్రకు (సిద్ది పేట), తరిగొప్పుల నారాయణస్వామి రాసిన భాగవతం, చంద్రశేఖర శతకాలకు ముందు మాట రాశారు. పలువురు పదవీవిరమణ పొందిన సందర్భంగా రచనలు చేశారు. కుటుంబ సభ్యులు ముఖ్యంగా తన భార్య ప్రేమలతాదేవి సహకారంతో రచనల్లో మరింత వేగం పెంచడానికి కారణమైందంటారు రాజమౌళి.

వాస్తు జ్యోతిష్య శాస్త్రాల్లో ప్రావీణ్యం

రాజమౌళికి వాస్తు, జ్యోతిష్య శాస్త్రాల్లో కూడ ప్రావీణ్యం ఉంది. ఇళ్ల నిర్మాణాల కోసం వాస్తు సలహాలు తీసుకునేందుకు నిత్యం ప్రజలు ఆయన వద్దకు వస్తుంటారు. జ్యోతిష్యంలోనూ సంప్రదిస్తారు.

ఉపయుక్తమైన రచనలు ఉండాలి

భావ అర్థముల సమ్మేళనమే శుద్ధం. అలాంటి శుద్ధమైన రచనలుండాలి. అందరికీ ఉపయుక్తమైన రచనలు ఉండాలి. ఒక రచన చదివితే పాఠకుడి భావనలో మార్పు తీసుకువచ్చే విధంగా, హృదయాలను హత్తుకునేలా ఉండాలి. పద్యం శాశ్వతమైనది. పద్యం కట్టుబాటులో రాయాల్సి ఉంటుంది. 50వేల పద్యాలు రాయాలనేది నా సంకల్పం.

- నారోజు రాజమౌళి, కవి రచయిత



నారోజు రచించిన పుస్తకాలు

సమస్యలు పరిష్కరించే వరకు

సమ్మె కొనసాగిస్తాం

● శిరోమణి , డాక్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు

ఉద్యోగపర్వం




డాక్ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం. మాపై పనిభారం అధికమైంది. అందువల్ల ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలి. పెన్షన్ సౌకర్యాన్ని కూడా కల్పించాలి. కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులను కూడా అమలు చేయాలి. మమ్మల్ని కూడా సివిల్ సర్వెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి. ఈ మేరకు అఖిల భారత డాక్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు సమ్మెను చేస్తున్నాం. అందువల్ల ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి. **- నారాయణఖేడ్**

భక్తుల ఇష్టదైవంగా కొలువుదీరిన శ్రీకృష్ణుడు

భక్తి

● పురుషోత్తమ చారి, పూజారి





భక్తుల ఇష్టదైవంగా శ్రీకృష్ణుడు బాసిల్లుతున్నాడు. నారాయణఖేడ్‌లో దశాబ్దాల క్రితం శ్రీకృష్ణ మందిర్‌ను నిర్మించి రాధాకృష్ణుల పంచలోహ విగ్రహాలను ప్రతిష్టింపజేసి నిత్య పూజలు నిర్వహించే వారు. మూడు దశాబ్దాల క్రితం దొంగలు ఆలయంలోని పంచలోహ విగ్రహాలను దొంగిలించుకుపోయారు. పది సంవత్సరాలకు పైగా ఆలయంలో నిత్య పూజలు కొనసాగలేదు. ఆలయ వ్యవస్థాపకుడు నందుసేట్ 2006లో జైపూర్ నుంచి ప్రత్యేకంగా రాధాకృష్ణుల విగ్రహాలను తెప్పించి ఆలయంలో ప్రతిష్టింపజేశారు. ఆలయ ఆవరణలో గోశాలను ఏర్పాటు చేశారు. పదకొండు సంవత్సరాలుగా ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. శ్రీకృష్ణజన్మాష్టమి, కార్తీక పౌర్ణమి, వైకుంఠ ఏకాదశి, కౌజాగిర్ పౌర్ణమి, గోవర్ధన గిరి పూజలు ఇక్కడ ప్రత్యేకంగా నిర్వహిస్తుంటారు. దేవాలయంలో భక్తుల సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంది. ఆలయంలో భక్తుల సహకారంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

- నారాయణఖేడ్



మట్టి పోతోంది

- అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు
- భారీగా పరిశ్రమలకు, నిర్మాణాలకు తరలింపు
- రాత్రికి రాత్రే భూములు గోతులమయం
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ సిబ్బంది
- పెట్టుబడి లేకుండా అడ్డగోలుగా అక్రమార్కుల దందా

హైదరాబాద్ నగర శివారులోని పటాన్‌చెరు, రామచంద్రాపురం అక్రమార్కులకు అడ్డాగా మారాయి. ఇప్పటివరకు నీటి దందాను, పరిశ్రమల వ్యర్థ రసాయనాల డంపింగ్, చెరువు శిఖం కబ్జాలు మాత్రమే చూశాం. ఇప్పుడు వాటి సరసన నయా దందా వచ్చి చేరింది. ఇక్కడ ప్రభుత్వ, అసైన్డ్ భూములు అధికంగా ఉన్నాయి. వాటిపై అక్రమార్కుల కన్నుపడింది. జిల్లాలో, రాజధాని నగరంలోని ఏ నిర్మాణానికైనా మొరం అవసరం. ఆ మొరం నగరంలో లభించడం లేదు. ఇదే వారికి అదునుగా మారింది. దీంతో మట్టి దందాకు తెరలేపారు. ఇక్కడి భూముల్లో మొరాన్ని మూడు ఎక్స్‌కవేటర్లు ఆరు లారీలు అన్న చందంగా తరలిస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన భూములను నిరుపయోగంగా మారుస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరించడం విడ్డూరం.

5



చిట్కుల్‌లోని అసైన్డ్ భూమిలో మట్టి తరలించడంతో ఏర్పడిన భారీ గుంత



జాంబవంతుడి వారసత్వం
యక్షగానానికి ప్రాణం

- చిన్నతనం నుంచే చిందు యక్షగానంలో రాణిస్తున్న పిల్లుట్ల దేవదాసు
- తండ్రి అబ్బసాయిలే ఆదర్శం
- సుమారు 20 వేలకు పైగా నాటకాల ప్రదర్శన
- మైరావణుడు పాత్ర ఆయనకెంతో ఇష్టం
- పలు అవార్డులతో ప్రముఖుల సత్కారం
- ఉద్యమంలో కళల ద్వారా తనవంతు సాయం
- సాంస్కృతిక సారథిలో ఉద్యోగం
- యక్షగానానికి పూర్వవైభవానికి ఇప్పటికీ కృషి

▶ సెంటర్ స్ప్రెడ్‌లో

చరిత్రను తెలిపేశక్తి ఫొటోగ్రఫీదే

- వృత్తి నైపుణ్యంతో ఉన్నత శిఖరాలు
- మానవీయ, నైతిక విలువలను పాటించాలి
- బంగారు తెలంగాణకు బాటలు వేయాలి : మండలి చైర్మన్ స్వామిగౌడ్

4



ఎగ్జిబిషన్‌లో ఫొటోలను తిలకిస్తున్న స్వామిగౌడ్, జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే ప్రభాకర్, జేసీ వెంకటేశ్వర్లు



'కాళేశ్వరం'పై ప్రజాభిప్రాయ సేకరణ

- నారాయణఖేడ్‌లో 23న ఏర్పాట్లు చేయాలి
- అధికారులకు కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ ఆదేశం

4

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాణిక్యరాజ్

శాంతికి విఘాతం
కలిగించొద్దు

- పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి
- సమస్యలుంటే పోలీసులకు సమాచారమివ్వాలి
- జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

4

పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి నీరుపోస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి



చరిత్రను తెలిపే శక్తి ఫొటోగ్రఫీదే

- వృత్తి నైపుణ్యంతో ఉన్నత శిఖరాలు
- మానవీయ, నైతిక విలువలను పాటించాలి
- బంగారు తెలంగాణకు బాటలు వేయాలి
- శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్



ఫొటోగ్రఫీ దినోత్సవంలో భాగంగా ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న స్వామిగౌడ్

సంగారెడ్డి రూరల్: చరిత్ర తెలిపే శక్తి ఒక్క ఫొటోగ్రఫీకే ఉందని శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్వర్యంలో శనివారం నిర్వహించిన 178వ ప్రపంచ ఫొటోగ్రఫీ వేడుకల్లో ఆయన పాల్గొని ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామిగౌడ్ మాట్లాడారు. ఛాయచిత్ర వృత్తి ఎంతో గౌరవ్రపదమైనదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా, స్మార్ట్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చినా ఫొటోగ్రఫీకి విలువ తగ్గలేదన్నారు. ఫొటోగ్రాఫర్లు వృత్తి నైపుణ్యాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎన్నో కష్ట, నష్టాలను ఎదుర్కొని తెలంగాణ ఉద్యమ సమయంలో అద్భుత ఫొటోలు తీసిన ఫొటోగ్రాఫర్ల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని స్వామిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫొటోగ్రాఫర్లు మానవీయ, నైతిక విలువలతో కూడిన ఫొటోలు తీయాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా ఉండి బంగారు తెలంగాణకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.

ఫొటోతో విషయాన్ని అర్థం చేసుకోవచ్చు

నిరక్షరాస్యులు ఒక ఫొటోని చూసి విషయాన్ని అర్థం చేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఒక పుస్తకం చదివిన దానికన్నా విషయాన్ని ఫొటో ద్వారా సులువుగా అర్థం చేసుకోవచ్చన్నారు. ఫొటోగ్రఫీ రంగంలో ఫొటోగ్రాఫర్లందరూ రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

తమదైన శైలిలో సేవలందిస్తున్నారు

ఫొటోగ్రాఫర్లు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి తమదైన శైలిలో చిత్రాలు తీస్తూ సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. ఫొటోగ్రఫీలో రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత ఆధునిక యుగంలో అందరూ సెల్ఫీలు తీసుకునే స్థాయికి సాంకేతిక రంగం ఎదిగిందని, ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ ఫొటోగ్రాఫర్లుగానే పరిగణించవచ్చన్నారు. ఫొటోగ్రఫీ ప్రారంభమై 178 ఏళ్లు అవుతున్నా ఈ 10 ఏళ్లలో వినూత్న మార్పులు సంతరించుకుందన్నారు.

భూగర్భంలోనూ ఫొటోలు తీసే సత్తా

ఆకాశంలో, భూగర్భంలోనూ చొచ్చుకుపోయి ఫొటోలు తీసే సత్తా ఫొటోగ్రాఫర్లకే ఉందని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల కృష్ణ అన్నారు. అనంతరం ఫొటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, డీఆర్వో రఘురాంశర్మ, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొండల్‌రెడ్డి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, డీపీఆర్వో యామిని, జడ్పీటీసీ మనోహర్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, ప్రభాకర్, నర్సింలు, షకిల్ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ అద్భుతమైన కళ

- జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి రూరల్: ఫొటోగ్రఫీ అనేది అద్భుతమైన కళని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని ఓ ప్రైవేటు హోటల్‌లో శనివారం ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానంతో వందల ఏళ్ల నాటి ఫొటోలను కూడా నేడు కొత్తగా తీర్చిదిద్దుతున్నారని ఎస్పీ కొనియాడారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్ మాట్లాడారు. కార్యక్రమంలో మంగ్లీపాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫొటోగ్రాఫర్లు జయానంద్, శ్రీనివాస్, గోపాల్, సురేందర్‌గౌడ్, జనార్దన్, కాసీం, రవి, శ్రీనివాస్, ప్రభాకర్, సత్యం, సురశ్ తదితరులు పాల్గొన్నారు.



ఫొటోగ్రఫీ దినోత్సవంలో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి

'ఖేడ్' రైతుబజారు రెడీ

- రూ. కోటితో నిర్మాణం పూర్తి
- త్వరలో మంత్రి హరీశ్‌రావుచే ప్రారంభోత్సవం
- పట్టణవాసులకు తీరనున్న ట్రాఫిక్ ఇబ్బందులు



నారాయణఖేడ్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న రైతు బజారు

నారాయణఖేడ్: నియోజకవర్గ కేంద్రం నారాయణఖేడ్‌లో రైతుబజారు నిర్మాణం పూర్తయింది. త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధమయింది. నారాయణఖేడ్ కూరగాయల మార్కెట్‌కు ప్రసిద్ధి. అయితే విక్రయానికి సరైన స్థలం లేకపోవడంతో అంబేద్కర్ చౌక్ నుంచి గణేష్ మందిర్ వరకు రోడ్డుపైనే వ్యాపా రులు, రైతులు క్రయవిక్రయాలను చేపట్టేవారు. దీంతో ఈ రోడ్డు గుండా వేళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ప్రధానంగా ఇదే ప్రాంతంలో పోలీస్ స్టేషన్, పోస్టాఫీస్, ఎస్‌బీఐ ప్రధాన శాఖ ఉన్నాయి. దీంతో ఈ రహదారి ఎప్పుడూ జనాలతో కిటకిటలాడేది. మంగళవారం సంత రోజు పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతున్నది. అయితే గత ఉప ఎన్నికల సమయంలో నారాయణఖేడ్‌లోని కూరగాయల మార్కెట్ పరిస్థితిని గమనించిన మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు రైతుబజారు నిర్మాణానికి రూ.కోటి నిధులను మంజూరు చేయించారు. ఆ మేరకు గతేడాది ఆయన స్థానిక పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో శంకుస్థాపన కూడా చేశారు. అనంతరం రైతు బజారు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం వంద మంది వ్యాపారులు కూరగాయలను విక్రయించేలా షెడ్లను నిర్మించారు. వాటితోపాటు 8షెటర్ల నిర్మాణమూ పూర్తయింది. అంతేకాకుండా షెడ్ల మధ్యన పార్కింగ్ టైల్స్‌ను కూడా నిర్మించారు. ప్రధాన ద్వారంగా ఆర్చి నిర్మాణం గేటు పనులు పూర్తయ్యాయి. రైతుబజారును మంత్రి హరీశ్‌రావు త్వరలో ప్రారంభోత్సవం చేయనున్నారు. దీంతో ఇక నారాయణఖేడ్‌లో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న కూరగాయల మార్కెట్ సమస్య తీరనున్నది. ఇక కార్యాలయాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఏళ్ల సమస్య తీరిపోతుంది



నారాయణఖేడ్ పట్టణంలో రైతు బజారు నిర్మాణం పూర్తయితే ఎన్నో ఏళ్లుగా నెలకొన్న సమస్య తీరిపోతుంది. ఇప్పటివరకు తాము రోడ్డుపైనే కూరగాయలను విక్రయించాల్సి వచ్చేది. దీంతో అటు పాదచారులకు, కూరగాయల కోసం వచ్చేవారికి ఇబ్బందులు ఎదురయ్యేవి. రైతు బజారును ప్రారంభిస్తే ప్రత్యేకంగా నిర్మించిన షెడ్లలో కూరగాయలను విక్రయించుకునే అవకాశం మాకు దక్కుతుంది.

-విఠల్, రైతు, చాంద్‌ఖాన్‌పల్లి

'కాళేశ్వరం'పై ప్రజాభిప్రాయ సేకరణ

- నారాయణఖేడ్‌లో 23న నిర్వహణ
- ప్రాజెక్టు వివరాలను ప్రజలకు తెలియజేయాలి
- జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్

సంగారెడ్డి రూరల్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై నారాయణఖేడ్‌లో 23న ప్రజాభిప్రాయ సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్ ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద సాగుకు ఎంత నీరందుతుంది? ఎన్ని మండలాల్లో భూమి ఆయకట్టు కిందికొస్తుంది? ఏయే చెరువులకు నీరందుతుందనే విషయాలను ఆయా గ్రామాల్లో టాంటాం వేయించి, ప్రజలకు వివరించాలన్నారు. 23న నిర్వహించే అభిప్రాయ సేకరణలో ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాన్ని వెల్లడించేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నారాయణ్‌ఖేడ్, అందోల్, సంగారెడ్డి నియోజకవర్గాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులను ప్రజాభిప్రాయ సేకరణకు విధిగా ఆహ్వానించాలని సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని 11 మండలాల్లో సుమారు 1.86 లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. నీటి పారుదల, మిషన్ భగీరథ, మత్స్యశాఖ, వ్యవసాయ శాఖాధికారులు ఆయా గ్రామాల్లో ప్రస్తుత స్థితిగతులపై నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జేసీ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నీటి పారుదల శాఖ డీఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖల అధికారులు, కాలుష్య మండలి ఈఈ భద్రగిరీష్ పాల్గొన్నారు.

శాంతికి విఘాతం కలిగించొద్దు

- పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి
- జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

జహీరాబాద్: శాంతి భద్రతలకు ఎవరూ విఘాతం కలిగించొద్దని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని రాయల్‌కోర్టు ఫంక్షన్‌హాల్‌లో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పండుగలు ప్రశాతంగా జరుపుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే వారు తమ వివరాలను పోలీసులకు ముందస్తుగా తెలియజేయాలన్నారు. ప్రతిష్ఠాపన మొదలుకుని నిమజ్జనం బాధ్యతగా వ్యవహరించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని, సమస్యలుంటే తమకు సమాచారం అందించాలన్నారు. అనంతరం ఆర్డీవో అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ అందరం కలిసిమెలిసి పండగలను జరుపుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం డీఎస్పీ రవి మాట్లాడుతూ పరస్పర సహకారం ఉంటేనే ప్రశాంత వాతావరణం ఉంటుందన్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సుభాష్, సినీ నిర్మాత శివకుమార్, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాణిక్‌రావు, ఏఎంసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ మండలధ్యక్షుడు వైజ్యనాథ్, వైస్ చైర్మన్ అజ్మత్, కౌన్సిలర్లు రవికిరణ్‌గుప్త, మోతిరాం, జహంగీర్, శేఖర్, నాయకులు భాస్కర్, మాజిద్, శ్రీనివాస్‌గుప్త, సుధీర్, లుక్మాన్, మల్లికార్జున్, సీఐ నాగరాజు, ఎస్ఐలు రాజశేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

ఎంఆర్ టీకాలకు విశేష స్పందన

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మోజీరాం రాథోడ్

గుమ్మడిదల: జిల్లాలో ఎంఆర్ టీకాలకు విశేష స్పందన లభిస్తోందని డీఎంహెచ్‌వో రామ్‌రాథోడ్ తెలిపారు. శనివారం గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా వేస్తున్నట్లు తెలిపారు. నిర్దిష్ట సమయంలోగా విద్యార్థులందరికీ టీకాలు వేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సు శోభ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనులు చేయని కాంట్రాక్టర్లను

బ్లాక్ లిస్టులో పెట్టాలి

● స్థాయీ సంఘ సమావేశంలో సభ్యుల డిమాండ్

సంగారెడ్డి టౌన్: జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని పలువురు సభ్యులు సూచించారు. సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్ పర్సన్ రాజమణి అధ్యక్షతన నిర్వహించిన ఏడో స్థాయీ సంఘం(పనులు), 1వ స్థాయీ సంఘం(ఆర్థిక, ప్రణాళిక) సమావేశాల్లో ఎమ్మెల్యే ప్రభాకర్‌తో పాటు జడ్పీటీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిన్నారం జడ్పీటీసీ ప్రభాకర్, పటాన్‌చెరు జడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలోని పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. వెంటనే వాటిని వేగవంతం చేయాలని, పని చేయని కాంట్రాక్టర్ల డిపాజిట్లను జప్తుచేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని సూచించారు. గతేడాది వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన వారికి బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. మిషన్ భగీరథ కింద ఇంట్రా పైపులైన్లు వేసిన గ్రామాలకు నీటిని సరఫరా చేయాలని తెలిపారు. రూ.90వేల కరెంటు బిల్లు రావడంతో గుండెపోటుతో మృతి చెందిన దిడ్గి గ్రామానికి రైతు కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న ఉపాధి హామీ కూలీ డబ్బును వెంటనే విడుదల చేయించాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ మనోహర్‌గౌడ్, సత్తయ్య, సీఈవో రవి, గణాంక అధికారి సయ్యద్ ఖరీం సాహెబ్, పర్యవేక్షకుడు జమ్లానాయక్ పాల్గొన్నారు.



జడ్పీ సమావేశంలో చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే ప్రభాకర్

రహదారుల నిర్మాణంలో

నాణ్యత లోపిస్తే ఉపేక్షించం

● ఆర్‌అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఇ చందులాల్

నారాయణఖేడ్: రహదారుల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని ఆర్‌అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఇ చందులాల్ అన్నారు. శనివారం నారాయణఖేడ్-దెగుల్‌వాడి, కంగ్టి-కొడబ్‌గల్ రహదారులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత పెరిగిందన్నారు. నాణ్యత ప్రమాణాలపై ప్రభుత్వం కచ్చితమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.17వేల కోట్ల పనులకు పరిపాలనా అనుమతులు లభించాయన్నారు. మండల కేంద్రాల నుంచి నియోజకవర్గ కేంద్రాలకు డబుల్, నియోజకవర్గం నుంచి జిల్లాకు నాలుగు వరుసల రోడ్లను నిర్మించాలనేది ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ ఈఈలు రమేష్, సంగారెడ్డి ఈఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈఈలు శ్రీనివాస్, శంకర్, ఏఈలు రాము, అంజయ్య, శశాంక్, శైలజ, వినోద్ ఉన్నారు.

గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు

● సారా తయారీ, విక్రయం మానేస్తే పునరావాసం

● జిల్లా ఎక్సైజ్ ఎస్పీ చంద్రయ్య



మాట్లాడుతున్న ఎస్పీ చంద్రయ్య

నారాయణఖేడ్: గంజాయి సాగుచేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్పీ చంద్రయ్య హెచ్చరించారు. శనివారం నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గంజాయి సాగు గతంలో కంటే చాలా తగ్గిందని, అయితే పక్షం రోజుల్లోనే జిల్లాలో 9కేసులు నమోదయ్యాయన్నారు. ఈ సందర్భంగా 6వేల గంజాయి మొక్కలను ధ్వంసం చేసినట్టు వివరించారు. గుడుంబా తయారీ కూడా జిల్లాలో తగ్గిందన్నారు. నారాయణఖేడ్ పరిధిలోనే కొద్ది మేరకు కొన సాగుతున్నట్టు తెలుస్తోందన్నారు. సారా తయారీ, విక్రయాలను మానేస్తే ప్రభుత్వం పునరావాసం కింద స్వయం ఉపాధి కల్పిస్తున్నట్టు వివరించారు. జిల్లాలో 129మందికి ఉపాధి కల్పించినట్టు చెప్పారు. నారాయణఖేడ్ సర్కిల్‌లోనే అధికంగా 62మందికి పునరావాసం సాయం అందజేసినట్టు తెలిపారు. జిల్లాలో పాత కేసులకు సంబంధించి 500మంది నిందితులను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. గంజాయి సాగు, విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ చంద్రయ్య హెచ్చరించారు.

మట్టి పోతోంది

అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు

భారీగా పరిశ్రమలకు, నిర్మాణాలకు తరలింపు

రాత్రికి రాత్రే భూములు గుంతలమయం

పట్టనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ



ఇంద్రేశంలో అక్రమంగా మట్టి తవ్వడంతో ఏర్పడిన గొయ్యి

పటాన్‌చెరు: రోడ్లు, వెంచర్లు ఇలా నిర్మాణం ఏదైనా మట్టి అత్యంత కీలకమైన ముడిపదార్థాలు. ఇసుక, కంకర, సిమెంట్‌లాగా మరి మట్టి, మొరం ఎక్కడా లభించదు. కానీ నిత్యం వేలాది లారీల్లో పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. ఎక్స్‌వేటర్, టిప్పర్లు, ట్రాక్టర్లు ఉంటే చాలు ఎడారిలో ఇసుకలా ఎంతైనా తవ్వుకునే అవకాశం పటాన్‌చెరు మండలంలో ఉంది. ఇక్కడి నుంచి రాజధాని నగరం హైదరాబాద్‌లోని చందానగర్, మాదాపూర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో నిర్మాణాలకు తరలిస్తున్నారు. తవ్వి.. తరలించే దూరాన్ని బట్టి టిప్పర్ మొరానికి, మట్టిని రూ.1500నుంచి రూ.2వేల వరకు విక్రయిస్తున్నారు. పటాన్‌చెరు, అమీన్‌పూర్ మండలాల పరిధిలో నిటీలాగే మట్టి దందా జోరుగా సాగుతోంది. నిత్యం 400 నుంచి 500 లారీల్లో మట్టి తరలిపోతోంది. పైసా పెట్టుబడి పెట్టకుండా కొనసాగుతున్న నయా దందా వెనక బడాబాబుల హస్తం ఉన్నట్టు పలువురు చర్చించుకుంటున్నారు. వారికి రెవెన్యూ యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు ఉన్నాయనేది బహిరంగ రహస్యం. రాజకీయ, అధికారిక అండదండలతో నడుస్తున్న యథేచ్ఛగా సాగుతున్నది.

అధికారుల అండదండలు

అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ యంత్రాంగం అండదండలతోనే మట్టి మాఫియా మూడు ట్రాక్టర్లు ఆరు టిప్పర్లుగా వర్ధిల్లుతోంది. పటాన్‌చెరు పారిశ్రామికవాడలో కొత్తగా నిర్మిస్తున్న ఓ పరిశ్రమకు పెద్ద ఎత్తున మట్టి అవసరం. సదరు యాజమాన్యం ఓ మట్టి కాంట్రాక్టర్‌ను సంప్రదించింది. రూ.5 లక్షలకు కాంట్రాక్టు కుదిరింది. అడ్డు తగిలే రెవెన్యూ సిబ్బందిని మచ్చిక చేసుకున్నాడు. రాజకీయ అండదండలతో ఇంద్రేశం పంచాయతీ పరిధిలోని రామేశ్వరం అసైన్డ్ భూముల్లోంచి రాత్రికి రాత్రే వందలాది ట్రిప్పుల మట్టిని పరిశ్రమకు తరలించాడు. సాయంత్రం చీకటి పడిన తరువాత ప్రారంభమైన మట్టి తరలింపు తెల్లవారుజాము వరకు నిరాటంకంగా సాగింది. పెద్ద ఎత్తున మట్టి తరలుతున్నా రెవెన్యూ సిబ్బంది అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. క్షేత్రస్థాయి సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. పెద్ద ఎత్తున మట్టిని తరలించిన సదరు కాంట్రాక్టర్ మరుసటి రోజు అక్కడి నుంచి బిచాణా ఎత్తేశాడు. మట్టి కాంట్రాక్టు లభించిన ప్రతిసారి జరిగేది ఇదే తంతు. పరిశ్రమలు, భారీ నిర్మాణాలు, వెంచర్లకు ఇలా ప్రతి పనికి తరలిస్తున్న మొరం అక్రమ మార్గంలో ప్రభుత్వ భూముల్లోంచి తరలిస్తున్నదే కావడం గమనార్హం. అమీన్‌పూర్, ఇంద్రేశం, చిట్కుల్, ఇస్నాపూర్, భానూర్, కర్ధనూర్, సుల్తాన్‌పూర్, చిన్నకంజర్ల, పెద్దకంజర్ల, లక్డారం తదితర గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లో ఏదో ఒక చోట నిత్యం మట్టి తరలింపు యథేచ్ఛగా కొన సాగుతూనే ఉంది.

గోతులు తవ్వినా చర్యలు శూన్యం

నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు పక్కదారి పడుతున్నా రెవెన్యూ యంత్రాంగంలో చలనం లేకుండాపోయింది. పట్టాదారులకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని కేవలం సాగుకు మాత్రమే వినియోగించుకోవాలి. అయితే అసైన్డ్ చట్టానికి విరుద్ధంగా అనేక గ్రామాల్లో మట్టి తవ్వకాలకు పట్టాదారులు తమ భూములను లీజుకు ఇస్తున్నారు. ఇంద్రేశం పంచాయతీ పరిధిలోని రామేశ్వరంలో అసైన్డ్ భూముల్లో మట్టిని భారీగా కొల్లగొట్టారు. ఇప్పుడా గ్రామమే దందాకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అక్కడి గోతులు సంగరేణి గనులను తలపించేలా ఉన్నాయి. వాటిలోకి వర్షపు నీరు చేరడంతో చెరువులను తలపిస్తున్నాయి. కర్ధనూర్ గ్రామంలో రోడ్డు పక్కన అసైన్డ్ భూముల్లోనూ ఇదే తంతు. చిట్కుల్ పంచాయతీ పరిధిలోని ఓ మెడికల్ కళాశాల సమీపంలో అసైన్డ్ భూముల్లోనూ భారీగా తవ్వకాలు జరుపుతున్నారు. అసైన్డ్ చట్టాన్ని పట్టాదారులు దారుణంగా ఉల్లంఘిస్తున్నా.. అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వం సదుద్దేశంతో ఇచ్చిన భూముల్లో మట్టి తరలించడంతో ఇప్పడవి నిరుపయోగంగా మారాయి. అయితే రెవెన్యూ యంత్రాంగం కనీసం పోలీసులకు కూడా ఫిర్యాదు చేయకపోవడంలో ఆంతర్యం బహిర్గతమే.

కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ భూముల్లో మట్టిని తరలించనీయం. ఎక్కడా తవ్వకాలు చేపట్టినా తమ దృష్టికి తెస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో తవ్వకాలు జరగకుండా నిఘా పెంచుతాం.

\- గిరి, తహసీల్దార్, పటాన్‌చెరు

24లోగా విద్యార్థుల ఆధార్ నమోదు చేయాలి

● నమోదు చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు

● జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

సంగారెడ్డి అర్బన్: విద్యాశాఖ చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో విద్యార్థుల ఆధార్ నంబర్లు 24లోగా నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం ఎంఈవో, సీఆర్పీ, ఎంఐఎస్, డీవోస్, కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థుల ఆధార్ నంబర్లు చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని, లేదంటే ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. నిర్ణీత గడువులోగా నమోదు పూర్తి చేయాలన్నారు. అనంతరం డీఈవో విజయకుమారి మాట్లాడుతూ చైల్డ్ ఇన్ఫోసైట్‌లో పేరు ఉండి ఆధార్ నంబర్ లేని విద్యార్థుల పేర్లను తొలగించాలని ఆమె ఆదేశించారు. దీర్ఘకాలంగా విద్యార్థి పాఠశాలకు రాకపోయినా విచారణచేసి మార్పులు చేర్పులు చేయాలన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు చైల్డ్ ఇన్ ఫోలో ఆధార్ నంబర్లు నమోదు చేయకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పటాన్‌చెరు, అమీన్‌పూర్ రెండు మండలాల్లో 80 పాఠశాలలకు 18 పాఠశాల నిర్వాహకులే సమావేశానికి హాజరుకావడంపై ఆమె అసంతృప్తిని వ్యక్తం చేశారు. వెంటనే ప్రైవేట్ యాజమాన్యాలతో ఎంఈవోలు సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థుల అటెండెన్స్ రిజిష్టర్లను సీఆర్పీలు పరిశీలించాలని సూచించారు. ఎంఈవో, సీఆర్పీలు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో రఘురాంశర్మ, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, ఆర్వీఎం సెక్టోరియల్ అధికారులు మంగీలాల్, ప్రశాంత్‌కుమార్, నోడల్ అధికారి లింబాజీ, డీసీఈబీ సెక్రటరీ వీరారెడ్డి, ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ శివప్రసాద్, ఎంఈవోలు, సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ వెంకటేశ్వర్లు

ఉత్తమ ఉపాధ్యాయులకు దరఖాస్తు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 5న జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు డీఈవో విజయకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. 12 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారు 23లోగా దరఖాస్తులను ఎంఈవోల సమర్పించాలని డీఈవో కోరారు.

సినిమాలు

పటాన్‌చెరు	
ఎస్ఎస్‌వీ	జయ జానకి నాయక
రుక్మిణి	లై
రామచంద్రాపురం	
సంగీత	జయ జానకి నాయక
జ్యోతి	ఫిదా
సదాశివపేట	
జ్యోతి	లై
మహేశ్వరి	జయ జానకి నాయక
బొల్లారం	
జ్యోతి	లై
సంగారెడ్డి	
నటరాజ్	జయ జానకి నాయక
రుక్మిణి	ఫిదా
సితార	లై
జోగిపేట	
శ్రీవెంకటేశ్వర	జయ జానకి నాయక

డెంగీతో విద్యార్థిని మృతి


షాలిని (ఫైల్ ఫొటో)

పుల్‌కల్: డెంగీ వ్యాధి సోకి తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థినీ శుక్రవారం రాత్రి మృతి చెందారు.చక్రియాల గ్రామానికి రొళ్లపాటి అంజనేయులు, పుష్పలత దంపతుల కుమార్తె పదేళ్ల షాలిని(10) పుల్కల్‌లోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి చదువుతుంది. షాలిని నెల రోజుల కిందట తీవ్ర అస్వస్థతకు గురైంది. సంగారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించడంతో కోలుకున్నారు. దీంతో తిరిగి పాఠశాలకు వెళ్లింది. కొద్దీ రోజుల క్రితం మళ్లీ అస్వస్థతకు గురవడంతో మెరుగైన వైద్యం కోసం రాజధానిలోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ పలు రకాల పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు డెంగీ వ్యాధి సోకినట్లుగా ధ్రువీకరించారు. షాలిని నిమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. షాలిని మృతిపై ప్రిన్సిపాల్ జ్యోతిహెబ్బీబా, ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించి శనివారం పాఠశాలకు సెలవు ప్రకటించారు. షాలిని అంత్యక్రియలు చక్రియాల్‌లో శనివారం నిర్వహించారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

వట్‌పల్లి: మహిళలు కొట్టారన్న మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగులపల్లిలో శనివారం జరిగింది. మృతుడి భార్య, స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గొల్ల గాలయ్య అనే వ్యక్తి వారం రోజుల క్రితం మృతి చెందగా ఈయన సమాధి వద్ద హక్కుల విషయంలో మృతుడు గోపాల్ (48), చాకలి చంద్రయ్య మధ్య గొడవ జరిగింది. దీంతో కక్ష కట్టిన చంద్రయ్య భార్య పద్మమ్మ, శంకరయ్య భార్య సుశీలమ్మ కలిసి వీరి ఇంటి ఎదుట నుంచి వెళ్తున్న గోపాల్‌ను పిలిచి నువ్వు మాకే ఎదురు చెప్తావా అంటూ చీపురు కట్టలు, చెప్పులతో కొట్టి దాడి చేశారు. దీంతో బాధితులు గ్రామ పెద్దలకు చెప్పగా వారెవ్వరూ శనివారం అందుబాటులో లేక పోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన గోపాల్ ఆడవారు ఇంత దారుణంగా కొట్టిన తర్వాత తాను ఎందుకు బతకడం అంటూ దాడి చేసిన వారి ఇంటి ఎదుటకు వెళ్లిన గోపాల్ తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఏసయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన గోపాల్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బంగారం, నగదుతో ఉడాయించిన మహిళ

● పోలీసులను ఆశ్రయించిన బాధితులు

పటాన్‌చెరు: పరిచయస్తుల వద్ద అప్పులు చేసిన ఓ మహిళ బంగారం, నగదుతో పరారైన సంఘటన పటాన్‌చెరు పట్టణంలో చోటు చేసుకుంది. పటాన్‌చెరు సీఐ ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని తార్నాక ప్రాంతంలోని మల్లాపూర్‌కు చెందిన మమత అనే మహిళ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటోంది. ఇరుగు పొరుగు మహిళలతో స్నేహంగా ఉంటూ తరచూ అప్పులు తీసుకునేది. తనకు ఇబ్బందులు ఉన్నాయని కొందరు మహిళల వద్ద బంగారం సైతం తీసుకుని తాకట్టు పెట్టి నగదు తీసుకుంది. ఎన్ని రోజులైనా తిరిగి తమ బంగారం, నగదు తిరిగి ఇవ్వకపోవడంతో రెండు రోజుల క్రితం మమతను నిలదీశారు. రెండు రోజుల్లో తిరిగి ఇచ్చేస్తానని నమ్మించి పరారైంది. దీంతో శనివారం బాధితులు పటాన్‌చెరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్వాతి, సునీత, ప్రమీల, మల్లమ్మ, రాణి అనే మహిళలు మమతకు 20తులాల బంగారం, రెండున్నర లక్షల నగదు, 15తులాల వెండి ఇచ్చామని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ ప్రభాకర్ తెలిపారు.

సార్వత్రిక విద్యకు ప్రవేశాలు ప్రారంభం

వట్‌పల్లి: పోతులబోగుడ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక విద్యావిధానంలో 2017-18 సంవత్సరానికి పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలు ప్రారంభించినట్టు ప్రధానోపాధ్యాయురాలు నీరజ తెలిపారు. చదువుపై ఆసక్తి కలిగి పదో తరగతిలో ప్రవేశం కోరే వారికి 3వ తరగతి టీసీ, బోనాఫైడ్, ఆధార్, కులము, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు, రెండు ఫోటోలు, ఇంటర్ ప్రవేశానికి ఎస్ఎస్‌సీ మెమో, పైన చూపడిన ధ్రువపత్రాలు తీసుకొని పాఠశాల పని వేళల్లో హాజరు కావాలన్నారు. ఎలాంటి రుసుం లేకుండా సెప్టెంబర్ 9 వరకు, అదనపు రుసుంతో సెప్టెంబర్ 14 వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

హత్నూర: గుండ్లమాచునూర్, నవాబుపేట గ్రామ శివారుల్లో రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తుండటంతో అదుపులోకి తీసుకొని తహసీల్దార్‌కు సమాచారం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవన్నారు.

అభాగ్యులకు సీఎం సహాయనిధి ఓ ఆపన్నహస్తం

● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి


బాధితుడికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు: ఉదారంగా అభాగ్యులకు సీఎం సహాయ నిధి నుంచి సహాయం అందుతోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను శనివారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అనేక రోగాలు, ప్రమాదాల బారిన పడుతూ వైద్య ఖర్చులు లేని వారికి సీఎం సహాయ నిధి ఓ ఆపన్నహస్తంలా మారిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో చూడని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత సీఎం కేసీఆర్ రికార్డు స్థాయిలో నిధులను విడుదల చేస్తున్నారన్నారు. మనిషి ప్రాణాలు నిలబెట్టేందుకు ఎంత ఖర్చుకైనా వెనకంజ వేయకూడదని ఆయన పదే పదే చెబుతున్నారన్నారు.

అభివృద్ధికి మారుపేరు టీఆర్ఎస్

పటాన్‌చెరు రూరల్: అభివృద్ధికి మారుపేరు టీఆర్ఎస్ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం పటాన్‌చెరు మండలం బానూర్, క్యాసారం గ్రామాల్లో పలు సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన అభివృద్ధి జరిగిందన్నారు. ఇంటింటికీ తాగు నీరు, డబుల్ బెడ్‌రూంలు అందిస్తున్న ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు దశరథ్‌రెడ్డి, ఎంపీపీ శ్రీశైలం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'ఆలయ భూములను కబ్జా నుంచి కాపాడాలి'

గుమ్మడిదల: మండలంలోని బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం భూములను కబ్జా చేరల నుంచి కాపాడి వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి భూములను పరిరక్షించాలని తహసీల్దార్ గోపాల్‌కు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, జిన్నారం బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, గుమ్మడిదల ఉప సర్పంచ్ ఎం.నరేందర్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయ భూములను కొందరు స్వార్థపరులు కబ్జా చేసి ఆ భూముల్లో ఇష్టానుసారంగా బోర్లు వేసి నీళ్లను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. భూములను కబ్జా చేయడమే కాకుండా ఆలయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆలయ ప్రతిష్ఠను దెబ్బతిస్తున్నారన్నారు. దేవాలయానికి సంబంధించిన భూములను వెంటనే సర్వే చేయించి కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. భూములను కాపాడకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

'ఫొటోగ్రఫీ ఓ అద్భుతమైన కళ'


కేక్ కట్ చేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్

జిన్నారం: ఫొటోగ్రఫీ ఓ అద్భుతమైన కళ వంటిదని జిన్నారం ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం జిన్నారంలో ఫొటో స్టూడియోల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాటలకందని ఎన్నో భావాలను ఫొటోలు వ్యక్తం చేస్తాయని ఎస్ఐ అన్నారు.

జోగిపేటలో

జోగిపేట: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం జోగిపేటలో మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అందోలు తాలూకా ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, సభ్యులు బండల రాజు, సంగమేశ్వర్, సంతోష్, హరీష్, మోషె, మనీష్, రఘు, ప్రవీణ్, శేఖర్, రామకృష్ణ, రవి, మహేందర్ పాల్గొన్నారు.

'ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం'


కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ శివప్రసాద్

పటాన్‌చెరు రూరల్: వృత్తి జీవితంలో ఒత్తిడి అనివార్యమని, దానిని అధిగమించడానికి విద్యార్థి దశ నుంచే సన్నద్ధులు కావాలని, అప్పుడే రాణించగలరని గీతం విశ్వవిద్యాయం, హైదరాబాద్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శివప్రసాద్ ఉద్బోధించారు. వావ్ రెవల్యూషన్ పేరిట కళాకృతి విద్యార్థి విభాగం ఏర్పాటు చేసిన ఒకరోజు వుమెన్ వెల్‌నెస్ వర్క్‌షాప్‌ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యశాలలో 250 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ప్రోవీసీ మాట్లాడుతూ ప్రతిరోజూ సమతుల ఆహారం తీసుకుంటూ శారీరక వ్యాయామం చేయాలని సూచించారు. విద్యార్థినులకు రెండు మూడు మిల్లీగ్రాముల ఉప్పు సరిపోతుందని, పెరుగు లేదా కూరల్లో అదనంగా ఉప్పు చేర్చి తినొద్దని సలహాఇచ్చారు. కార్యశాలలో శారీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు, స్వీయరక్షణ పద్ధతులను కూడా నేర్చుకోవాలని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ సూచించారు. విద్యార్థినులు రోజువారి కార్యకలాపాల్లో మునిగిపోయి ఆరోగ్య సంరక్షణ, ఫిట్‌నెస్ వంటి అంశాలకు ప్రాధాన్యం తగ్గిస్తున్నారని, ఇది సమీప భవిష్యత్తులో దురదృష్టకర పరిణామాలకు దారితీస్తుందని కార్యశాల శిక్షకురాలు పూర్ణిమమండవ హెచ్చరించారు. ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన పద్ధతులను నేర్పిస్తామని ఆమె చెప్పారు. వినూత్న పద్ధతులను తాము నేర్చుకున్నామని, వాటిని నిరంతరం సాధన చేస్తామని విద్యార్థులు తెలిపారు.

శివంపేట చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన ఏఎంసీ చైర్మన్

జోగిపేట: జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం శనివారం మార్కెట్ పరిధిలోని శివంపేట చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్‌లోని రిజిష్టర్లను, రికార్డులను ఆయన పరిశీలించారు. అంతకు ముందు చెక్‌పోస్ట్ సిబ్బందిని ఆ దారి గుండా వెళ్ళే వాహనాలలో తరలించే సరుకుల వివరాలను, చెల్లించే మార్కెట్ సెస్సు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీధర్, టీఆర్ఎస్ నగర పంచాయతీ శాఖాధ్యక్షుడు వెంకటేశం, నాయకుడు అల్లె గోపాల్, సిబ్బంది సునీల్, ఖాజా పాల్గొన్నారు.

సమ్మె బాటలో పోస్టల్ ఉద్యోగులు

హత్నూర: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకోవాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాల పోస్టల్ శాఖ ఉద్యోగులు సమ్మెబాట పట్టారు. దీంతో ఆయా గ్రామాలకు పోస్టల్ శాఖ ద్వారా వచ్చే కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రభుత్వం దిగి వచ్చి తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు.

'పిల్లలకు పోషక విలువలున్న ఆహారం ఇవ్వాలి'

పటాన్‌చెరు రూరల్: పిల్లలకు పోషక విలువలున్న ఆహారం అందించాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చిట్కుల్ సర్పంచ్ సుంకరి రవీందర్ తెలిపారు. శనివారం పలు గ్రామాల్లో చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చిట్కుల్‌లో జరిగిన కార్యక్రమాన్ని రవీందర్ ప్రారంభించి చిన్నారులకు వ్యాక్సిన్, సంబంధిత పత్రాలను అందజేశారు. వ్యాక్సినేషన్ అందరికి అందేలా కృషి చేస్తున్న ఆరోగ్య శాఖ సిబ్బంది అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముత్తంగి త్రివేణి పాఠశాలలో ఆ సంస్థల అధినేత వీరేంద్ర చౌదరి దగ్గరుండి విద్యార్థులకు వ్యాక్సిన్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థల సీఈవో సాయి నర్సింహారావు, ప్రిన్స్‌పాల్ మాలిని దేవి, ఇన్‌చార్జి సతీష్ పాల్గొన్నారు.

'మోడల్'లో ఇంటర్ అడ్మిషన్లు

జిన్నారం: బొల్లారం మోడల్ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాల కోసం ఈ నెల 23 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్స్‌పాల్ శైలజ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఇంటర్‌లో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల వారు సంప్రదించాలని ప్రిన్స్‌పాల్ తెలిపారు.

బీజేవైఎం మండల నూతన కార్యవర్గం ఎన్నిక

పటాన్‌చెరు: మండల బీజేవైఎం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నూతన కమిటీ సభ్యులకు బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బ్రైండకుమార్ పదవీ బాధ్యతలు అప్పగించారు. మండల బీజేవైఎం అధ్యక్షుడిగా అబ్బుగారి సతీష్, ఉపాధ్యక్షులుగా రాజేష్, అరవిందరెడ్డి, మధు, నర్సింహ, ప్రధాన కార్యదర్శులుగా శ్రీకాంత్, తలారి శ్రీనివాస్, కార్యదర్శులుగా నవీన్, రాకేష్, ఎల్లమయ్య, మాణిక్యం, కోశాధికారిగా ఎల్లారెడ్డి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా మహేష్, రవి, విజయ్‌కుమార్, రాజు, వెంకటేష్, నాగరాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌గుప్త, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.

జిన్నారంలో నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు

జిన్నారం: జిన్నారంలో గడ్డపోతారం మైలాన్ పరిశ్రమ ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు సర్పంచ్ యాదగిరి తెలిపారు. శనివారం ప్లాంట్ నిర్మాణ పనులను సర్పంచ్, పరిశ్రమ జీఎం చలపతిరావు పరిశీలించారు.

'రోడ్డును బాగు చేయాలి'

సదాశివపేట: పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీకి వెళ్లే రోడ్డు పూర్తిగా గోతులమయమైందని వెంటనే మరమ్మతులు నిర్వహించి రోడ్డును బాగు చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.తాజోద్దీన్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మూడేళ్లుగా సిద్ధాపూర్ కాలనీకి వెళ్లే రోడ్డుపై బీటీ పొడై రహదారి గుండా ప్రయాణించేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నా సంబంధిత మున్సిపల్ అధికారులు, పాలకులు స్పందించడం లేదన్నారు. వెంటనే రోడ్డును బాగు చేయాలని లేని పక్షంలో 4వ వార్డు, 12వ వార్డు ప్రజలతో కలిసి తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని తాజోద్దీన్ హెచ్చరించారు.

'ఉద్యోగులకు న్యాయం చేయండి'

సంగారెడ్డి రూరల్: డీఆర్డీవోలో విధులు నిర్వహిస్తున్న సెర్ప్ ఐకేపీ ఉద్యోగులు అకౌంటెంట్లు, ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని నాలుగు రోజులుగా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యోగులకు మద్దతు తెలిపి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని నిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యోగులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కవిత, శోభన్, పద్మ, మహేశ్, కల్ప న, మంజుల, స్వరాజ్, లావణ్య, భాగ్యరథి పాల్గొన్నారు.

పోటీలకు ఎంపికైన 160 మంది విద్యార్థులు

కొండాపూర్: గిర్మాపూర్ గురుకుల పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14, అండర్ 17 క్రీడల్లో పాల్గొనేందుకు మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 450 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో వివిధ రకాల క్రీడల్లో 160 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో భీంసింగ్ తెలిపారు. ఈ క్రీడల్లో పీఈటీలు రహీం, రాజుగౌడ్, జనార్దన్, రామ్‌చంద్రం, ప్రసన్న, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

పగిలిన పైపు.. ఎగిసిన మంజీర నీరు

కొండాపూర్: మల్కాపూర్-మల్లేపల్లి ప్రధాన రహదారి రోడ్డు పక్కన ఉన్న మంజీర నీటి పైప్‌లైన్ పగిలిపోయింది. రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఎక్స్‌కవేటర్‌తో చెట్లను తొలగిస్తున్న నేపథ్యంలో రోడ్డు పక్కనే ఉన్న పైపులైన్‌కు తగలడంతో అది పగిలిపోయి సుమారు అరగంటకు పైగా నీరు వృథాగా పోయింది. పైపులైన్ పగలడంతో నీరు కాస్తా పైపైకి ఎగజిమ్మింది. మల్లేపల్లిలోని మద్యం పరిశ్రమలకు వెళ్లే ఈ మంజీర నీరు పైపులైన్ పగలడంతో సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఇదే విషయమై మంజీరా లైన్ మేనేజర్ అమీరుద్దీన్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా పైపులైన్ పగిలింది వాస్తవమేనని తక్షణమే నీటిని ఆపించామని, ఆదివారం మరమ్మతులు చేయిస్తామని వివరణ ఇచ్చారు.

ప్రశాంతంగా టైపు రైటింగ్ పరీక్షలు

సంగారెడ్డి రూరల్: టైప్ రైటింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్‌లకు శనివారం సంగారెడ్డిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలను ఈ నెల 19, 20 తేదిల్లో రెండు రోజుల పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు బ్యాచ్‌లుగా నిర్వహిస్తున్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, రామచంద్రాపురం, సదాశివపేట, జహీరాబాద్ ప్రాంతాల నుంచి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

మొక్కలతోనే మానవాళి మనుగడ

• ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట రూరల్: మానవాళి మనుగడ మొక్కలతోనే ముడిపడి ఉందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం పట్టణంలోని పద్మశాలి శ్మశాన వాటిక ఆవరణలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అక్కడ పలు రకాల మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వర్గాల వారు తమ తమ శ్మశాన వాటికల్లో గతించిన వారి చిహ్నంగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మనిషి పుట్టుక మొదలు మరణం వరకు మొక్కలు ఎన్నో రకాలుగా దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పట్నం విజయలక్ష్మి, వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, పద్మశాలి సేవా సంఘం బాధ్యులు చిలువరి రవి, జనార్దన్, కొంగరి ప్రభు, అంబటి విశ్వనాథం, మునిపల్లి మనోహర్, కాశీనాథం, మునిపల్లి రమేశ్,



శ్మశాన వాటికలో మొక్కను నాటి నీరుపోస్తున్న ఎమ్మెల్యే చింతాప్రభాకర్

గుజ్జం ఆంజనేయులు, మదునాల నర్సింలు, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతాగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఇసాఖ్‌అబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో స్వామిగౌడ్ పూజలు



హనుమాన్ మందిరంలో శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి రూరల్: శ్రావణ మాసంలో చివరి శనివారం సందర్భంగా ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామ పంచాయతి పరిధిలోని దాసుగడ్డ తండాలోని హనుమాన్ మందిరంలో శనివారం శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, టీఆర్ఎస్ సంగారెడ్డి పట్టణ, మండలం, కంది మండలాల అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, అశోక్, చిల్వరి ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంసింగ్ నాయక్, మోహన్ నాయక్ ప్రకాష్‌నాయక్, దూదిసింగ్‌నాయక్, దశరత్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'విమోచనం' ను అధికారికంగా నిర్వహించాలి

• డీఆర్వోకు బీజేపీ నాయకుల వినతి

సంగారెడ్డి అర్బన్: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరుతూ శనివారం బీజేపీ అధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్‌లో డీఆర్వో రఘురాంశర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం ఆగస్టు 15న సిద్ధిస్తే, హైదరాబాద్ సంస్థానం మాత్రం సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశపాలన నుంచి విమోచనమైందన్నారు. హైదరాబాద్ సంస్థానంలో భాగంగా విమోచనం పొందిన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని జిల్లాలో ఆయా ప్రభుత్వాలు సెప్టెంబర్ 17న ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



డీఆర్వో రఘురాంశర్మకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి తదితరులు

రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, నందీశ్వర్‌గౌడ్, చంద్రశేఖర్, గోదావరి, అంజిరెడ్డి, తెలంగాణ విమోచన కమిటి జిల్లా చైర్మన్ జే.మురళీధర్‌రెడ్డి, నాయకులు రవీందర్, నరేందర్‌రెడ్డి, అమర్‌సింగ్, విజయలక్ష్మి, వేణుమాధవ్, పవన్, వెంకటనర్సింహారెడ్డి, నల్లా నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్థుల చైతన్య ర్యాలీ

కంది: సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని చిద్రుప్ప గ్రామంలో గౌడ కులస్థులు చైతన్య ర్యాలీ ప్రారంభించారు. బేగంపేట, అందూర్, చిన్నకంజర్ల, పెద్దకంజర్ల,



చైతన్య ర్యాలీని ప్రారంభిస్తున్న మహేష్‌గౌడ్

లక్డారం, బ్యాతోల్ మీదుగా ర్యాలీ నిర్వహించి వేడుకలు జరుపుకున్నారు. జైగౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు ఇ.మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్థులు ప్రదర్శనగా బయలుదేరారు. ఈ సందర్భంగా మహేష్‌గౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలన్నారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో జత చేయాలని, లేని పక్షంలో చరిత్ర నుంచి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్థులు ఇ.వేణుగౌడ్, ఇ.లక్ష్మణ్‌గౌడ్, ఎస్.శ్రీనివాస్‌గౌడ్, ఇ.నర్సన్నగౌడ్, ప్రతాప్‌గౌడ్, శంకర్‌గౌడ్, భూపతిగౌడ్, సాయిగౌడ్, అనంతరామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ యాత్రకు తరలిన జేఏసీ నాయకులు



సంగారెడ్డి నుంచి బయలు దేరుతున్న టీజేఏసీ నాయకులు

సంగారెడ్డి అర్బన్: హైదరాబాద్‌లో ధర్నాచౌక్ ఎత్తివేయడాన్ని నిరసిస్తూ టీజేఏసీ చైర్మన్ కోదండరాం తలపెట్టిన చలో ఢిల్లీ యాత్రకు శనివారం జిల్లా జేఏసీ నాయకులు సంగారెడ్డి నుంచి బయలుదేరారు. డివిజన్ కన్వీనర్ తుల్జారెడ్డి ఆధ్వర్యంలో చలో ఢిల్లీ యాత్రకు బయల్దేరిన వాహనాన్ని డివిజన్ చైర్మన్ కిష్టయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఈనెల 21, 22, 23 తేదీల్లో ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్లు సాయిలు, మల్లయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేశ్, టీవీయూవీ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ తదితరులున్నారు.

నేడు బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశం

సంగారెడ్డి అర్బన్: బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 20న ఉదయం 10:30గంటలకు సంగారెడ్డిలోని టీఎన్‌జీవోస్ భవన్‌లో నిర్వహించనున్నట్టు జిల్లా అధ్యక్షుడు ఎం.విష్ణువర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని బీజేవైఎం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆపై స్థాయి బాధ్యత కలిగిన నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా కోస్గె వీరేశ్



కోస్గె వీరేశ్

సదాశివపేట: సదాశివపేట పట్టణ బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కోస్గె వీరేశం నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి సమక్షంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ కోస్గె వీరేశ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓబీసీ అధ్యక్షుడు కోస్గె వీరేశ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో త్వరలోనే ఓబీసీ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సదాశివపేట మున్సిపల్‌పై బీజేపీ జెండా ఎగురవేస్తామని కోస్గె వీరేశ్ పేర్కొన్నారు.

'సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి'

సంగారెడ్డి రూరల్: సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని ఆర్‌సీవో కార్యాలయం ఎదుట శనివారం ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు చేయకుండా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. వెంటనే సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని లేని పక్షంలో సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వరాజ్, బాబురావు, అరవింద్, సంతోష్, తేజ, భరత్, కుమార్, రమేష్, సాయి, కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శనైశ్చర ఆలయం

కొండాపూర్: మాందాపూర్ గుట్టపై ఉన్న శనైశ్చర ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శనిత్రయోదశి కావడంతో శనైశ్వర స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం 4 గంటల నుంచి శనైశ్చర స్వామికి నువ్వుల నూనె, నవ ధాన్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

నారాయణఖేడ్ సినిమాలు

పెట్నాంసువర్ణ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు.. నేనే మంత్రి
పెద్దశంకరంపేట	
లక్ష్మి	జయ జానకి నాయక

చినుకుపడితే చిత్తడే

● రహదారి సక్రమంగా లేక మూడు గ్రామాల ప్రజల అవస్థలు



బురదమయంగా మారిన రోడ్డుపై ఇబ్బందులకు గురవుతున్న ద్విచక్ర వాహన చోదకులు

నారాయణఖేడ్: చినుకు పడితే తమ గ్రామానికి వెళ్లడానికి ఇబ్బందులకు గురవుతున్నామని మండల పరిధిలోని గునుకుల కుంట మాద్వార్ తండా పెద్ద శంకరంపేట మండలం బద్దారం గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. నారాయణఖేడ్ పెద్దశంకరంపేట ప్రధాన రహదారి నుంచి గునుకుల కుంట నుంచి బద్దారం వరకు వెళ్లే దారి మట్టి కావడంతో ఏ కొద్ది పాటిగా వర్షం పడిన రహదారి మొత్తం బురదమయంగా మారుతుందని ఆయా గ్రామాల వాసులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు గొప్పలు చెబుతున్నప్పటికీ తమ గ్రామాల రహదారి ఇప్పటికీ కనీస అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఫలితంగా మూడు గ్రామాలకు చెందిన వారు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈ రోడ్డు గుండా ప్రతి రోజు 80 వరకు ద్విచక్ర వాహనాలు 20 వరకు నాలుగు చక్రాల వాహనాలు నడుస్తుంటాయని రోడ్డు సక్రమంగా లేక పోవడంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ గ్రామాల రహదారిని అభివృద్ధి చేయాలని వారు కోరుతున్నారు.

రహదారి సక్రమంగా లేక ఇబ్బందులు



తమ గ్రామాలకు వెళ్లే రహదారి సక్రమంగా లేక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని మాద్వార్ తండాకు చెందిన రవీందర్ అన్నారు. తమ రోడ్డు మట్టి రోడ్డు కావడంతో ఏ కొద్ది పాటిగా వర్షం వచ్చిన బురదమయంగా అవుతుందన్నారు. అందువల్ల అధికారులు స్పందించి రోడ్డుకు మెటలింగ్ పనులు బీటీ పనులు చేయించాలి.

\- రవీందర్

రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన క్రీడాకారుడికి ఎమ్మెల్యే సన్మానం



ఖానాపూర్(కె) రమేశ్‌కు సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్: కిక్‌బాక్సింగ్ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన సిర్గాపూర్ గ్రామ క్రీడాకారుడు రమేశ్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శనివారం సన్మానించారు. మండల పరిధిలోని ఖానాపూర్(కె) గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద రమేశ్‌ను సన్మానించి జాతీయ స్థాయిలో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి రమేశ్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ సర్పంచ్ మనీశ్‌పాటిల్, ఎంపీటీసీ సంజీవ్‌రావు, నాయకులు యాదవరావు, నర్సింలు పాల్గొన్నారు.

నర్సింలుకు సీఎంఆర్ఎఫ్ సాయం

నారాయణఖేడ్: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మండల పరిధిలోని చాంద్‌ఖాన్‌పల్లికి చెందిన నర్సింలుకు శనివారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి రూ.17 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాసిత్, ఎంపీటీసీలు రామక్రిష్ణ, ముజమ్మిల్ ఉన్నారు.

నేడు 'ఎన్ఐవోఎస్' పరీక్షలు

కల్హేర్: ఆదివారం జరిగే జాతీయ ఓపెన్ స్కూల్స్ పరీక్షలను విజయవంతం చేయాలని కల్హేర్ ఎంపీడీవో ఉమాదేవి సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ దేవయ్య కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఐవోఎస్ పరీక్ష ప్రశ్న పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి పంచాయతీ నుంచి 10 మంది అభ్యాసకులు హాజరవుతారని పరీక్ష సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.

'ఖేడ్'లో కొనసాగిన క్రీడాకారుల ఎంపిక



మండల స్థాయి క్రీడాకారులను ఎంపిక చేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్: స్కూల్ గేమ్స్ నిర్వాహణ కోసం అండర్ 17 విభాగంలో శనివారం నారాయణఖేడ్ తహసీల్దార్ గ్రౌండ్‌లో క్రీడాకారులను ఎంపిక చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న బాల బాలికలను వాలీబాల్ ఖోఖో, కబడ్డీ, విభాగంలో ఎంపికలు చేశారు. వీరిని జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు పంపించనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

ఎక్సైజ్ ఎస్పీకి ఘనంగా సన్మానం

నారాయణఖేడ్: జిల్లా ఎక్సైజ్ ఎస్పీ చంద్రయ్య మొదటి సారిగా నారాయణఖేడ్‌కు రావడంతో ఆయనకు స్థానిక ఎక్సైజ్ కాంట్రాక్టర్ వెంకగౌడ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సూర్యప్రకాశ్, గంగాధర్, కిరణ్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా గాధ పూజా మహోత్సవం

కంగ్టి: మండల పరిధిలోని జమ్గి(కె) లో కొనసాగుతున్న అఖండ హరినామ సప్తహాలో భాగంగా శనివారం గాధ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గాధ పూజకు ముఖ్య అతిథిగా కత్తల్‌వాడికి చెందిన బాలాజీ మహరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంతోష్‌మహరాజ్, వైజ్యనాథ్, గోవింద్, బాబురావు, రాంరావు, రెడ్డి వీరేశం పాల్గొన్నారు.

'వాసవీక్లబ్ సేవలు అభినందనీయం'



వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు, వంట సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

మనూరు: గ్రామీణ ప్రాంతాల్లో వాసవిక్లబ్ సేవలు చేయడం అభినందనీయమని వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ రాజేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మనూరులో నిరుపేదలకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా చీరలు, వంట సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1961 లో స్థాపించబడిన ఈ క్లబ్ దేశంలో 1,729 క్లబ్‌లలో సంవత్సరానికి రూ.80 కోట్లతో వివిధ రకాల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఈ సేవాకార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో చేయడం చాలా ఆనందంగా ఉందని ఇక ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఖేడ్‌వాసవీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాటేపల్లి భూషణం, కోటగిరి మల్లేశం, జోన్ చైర్మన్ నగేశ్, బాధ్యులు పూర్ణచంద్రరావు, విద్యాసాగర్, సాయిలు, స్థానికులు డాక్టర్ చంద్రమోహన్‌ఉన్నారు.

'పిల్లలందరికి తప్పకుండా టీకాలు వేయించాలి'

సిర్గాపూర్: ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మిజిల్స్ రూబెల్లా టీకాలను 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ తప్పకుండా వేయించాలని తట్టు రూబెల్లా వ్యాధిని నివారించవచ్చని డాక్టర్ సునీల్ అన్నారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో క్యాంపులు నిర్వహించి సిబ్బంది టీకా మందులు వేయడం జరుగుతుందని ఈ క్యాంపులో అంగన్‌వాడీ, 'ఆశ' వర్కర్లు పాల్గొంటున్నారు. శనివారం మార్డి, బీబీపేట్, ఖాజాపూర్, సిర్గాపూర్‌లో క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో సోహెద్, ఏహెచ్‌ఏ రాంచందర్, స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.

కంగ్టిలో

కంగ్టి: పిల్లలకు మీజిల్స్ రూబెల్లా టీకాలు వేయించడంలో నిర్లక్ష్యం చేయరాదని పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రశాంత్ అన్నారు. శనివారం కంగ్టిలోని ఎస్టీబాలుర రెసిడెన్షియల్‌లో విద్యార్థులకు మిజిల్స్ టీకాలు వేశారు. ఈ టీకాలపై వచ్చే దుష్ప్రచారాన్ని నమ్మరాదన్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకై ఈ టీకా తప్పక వేయించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెన్నయ్యనాయుడు, సూపర్‌వైజర్ సబిత, ఏఎన్ఎం సంగీత, పాల్గొన్నారు.

వాసవి, వనిత క్లబ్ చేయూత

సిర్గాపూర్: సమాజ సేవే లక్ష్యంగా తమ వంతు కృషి చేస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న వాసవి, వనిత క్లబ్ మండల పరిధిలోని కడ్పల్‌లో గ్రామానికి చెందిన వితంతరాలు వద్ద స్వరూపకు వనిత క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేశారు. అలాగే పాఠశాలల్లోని పేద విద్యార్థులు 15 మందికి బ్యాగులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ రాజేందర్, ఎంపీటీసీ పరమేశ్వర్, వనిత క్లబ్ అధ్యక్షులు స్వాతి పాల్గొన్నారు.

'ఖేడ్'లో మోస్తరు వర్షం

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం నుంచి ఓ మోస్తారుగా వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా వర్షం లేక పోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

శనివారం ఓ మోస్తారుగా వర్షం కురియడంతో పంటలకు జీవం పోసినట్లు అయిందని రైతులు అంటున్నారు.

'సమగ్రాభివృద్ధి చర్చా గోష్టిని విజయవంతం చేయండి'



కరపత్రం విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

కల్హేర్: నారాయణఖేడ్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధిపై ఈనెల 20న ఖేడ్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగే చర్చాగోష్టిని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాణిక్యం కోరారు. శనివారం మండల పరిధిలోని మార్డిలో చర్చాగోష్టి కరపత్రం విడుదల చేసిన ఆయన అనంతరం మాట్లాడుతూ నేడు ఖేడ్ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడమే అనుకుంటున్నారు. పాలకులు ఖేడ్ పరిధిలో అనేక వనరులున్నాయని అయినప్పటికీ రైతుల భూములకు నీరు అందడం లేదని ఆరోపించారు. సారవంతమైన భూములు ఉన్న ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి రైతులను అభివృద్ధి చేసే ఉద్దేశ్యం చిత్తశుద్ధి పాలకులకు లేదని మాణిక్యం ఆరోపించారు. కార్యక్రమంలో ఎన్‌పీజ్ రీ జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్, సీపీఎం నాయకులు చిరంజీవి, రాములు పాల్గొన్నారు.

కంగ్టిలో

కంగ్టి: వెనుక బాటు తనానికి గురైన నారాయణఖేడ్ ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం ఈనెల 20న సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే చర్చాగోష్టిని జయప్రదం చేయాలని జిల్లా కమిటీ బాధ్యులు మాణిక్యం పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తడ్కల్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో నీటి వనరులున్నా ప్రయోజనం లేదన్నారు. పరిశ్రమలు లేక వలసలు పెరుగుతున్నాయన్నారు. సమగ్రాభివృద్ధికి అందరి సలహాలు, సూచనలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్చాగోష్టి ఏర్పాటు చేశామన్నారు. ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి హాజరవుతారని అన్నారు. మేధావులు, విద్యావంతులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ప్రజా సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఖేడ్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మండల బాధ్యులు రుస్తుం జలీల్, రామప్ప, సిద్దు, హన్మంతు పాల్గొన్నారు.

డాక్ సేవకుల ర్యాలీ

నారాయణఖేడ్: న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత డాక్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న డాక్ సేవకులు శనివారం నారాయణఖేడ్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శిరోమణి మాట్లాడుతూ తమకు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలన్నారు. అంతే కాకుండా పింఛన్ సదుపాయం కల్పించాలని, జీడీఎస్‌లకు సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలన్నారు.



డాక్ సేవకులు 'ఖేడ్'లో నిర్వహిస్తున్న ర్యాలీ

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	నేనే రాజు, నేనే మంత్రి
అనురాగ్	జయ జానకి నాయక

'ప్రజాశ్రేయస్సుకు ప్రభుత్వం కృషి'



బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్

జహీరాబాద్: ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. గడిచిన మూడేళ్ల కాలంగా కేసీఆర్ పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్నారన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో ఉండడం మనందరి అదృష్టమన్నారు. అనంతరం పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. జహీరాబాద్‌కు చెందిన అలీమున్నీసాబేగంకు 60వేలు, కోహీర్‌కు చెందిన షహాదాబేగంకు 35వేలు, కంబాలపల్లికి చెందిన పద్మమ్మకు 45వేలు, హద్నూర్ గ్రామానికి చెందిన శారదకు 17వేల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నామరవికిరణ్, పట్టణ అధ్యక్షుడు మురళీకృష్ణాగౌడ్, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, ఆయా మండలాలకు చెందిన పార్టీల నాయకులు కలీం పాల్గొన్నారు.

పోలీసుల పహారాలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు ప్రారంభం

కోహీర్: మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో శనివారం మిషన్ భగీరథ పైపులైన్ పనులు ప్రారంభమయ్యాయి. 65వ జాతీయ రహదారి విస్తీర్ణం పనుల్లో భూములు కోల్పోయిన లబ్ధిదారులు తమకు సరైన పరిహారం చెల్లించలేదని కొన్ని నెలలుగా ఆ గ్రామంలో సర్వీస్ రోడ్డు, మిషన్ భగీరథ పైపులైన్ పనులను చేయనివ్వలేదు. గతంలో ఆర్డీవో, డీఎస్పీ గ్రామసభలు నిర్వహించి గ్రామస్థులకు నచ్చజెప్పినప్పటికీ భూనిర్వాసితులు ఒప్పుకోలేదు. దీంతో చాలా రోజులుగా ఆ గ్రామంలో సర్వీస్ రోడ్డు నిర్మాణం, మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం పనులు ఆగిపోయ్యాయి. ఎట్టకేలకు శనివారం పోలీసుల పహారాలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు ప్రారంభమయ్యాయి.

ఘనంగా 'ఫొటోగ్రాఫర్స్ డే'



ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

రాయికోడ్: మండల కేంద్రమైన రాయికోడ్‌లోని శ్రీపాండురంగేశ్వర ఆలయంలో శనివారం ఫొటోగ్రాఫర్స్ డేను ఘనంగా నిర్వహించారు. కెమేరాను కనుగొన్న లూయిస్‌డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సుభాష్, ఎఎస్ఐ బస్వరాజ్‌లు మాట్లాడుతూ చిరస్థాయిగా గుర్తుండేది ఫొటోనేనని వారన్నారు. ఫొటోలు తిపి జ్ఞాపకాలను గుర్తు చేస్తాయన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుభాశ్, భాస్కర్, చంద్రకాంత్(రాజు), భూమేశ్, నర్సింలు, లింగం, లైక్, పాండు, ప్రశాంత్, కిరణ్, రాఖీ, ముస్తాఫ, మాణయ్య, యాదుల్, రసూల్ పాల్గొన్నారు.

'ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరాలి'

జహీరాబాద్: ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరాలని పలువురు అన్నారు. శనివారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమం 70సంవత్సరాలకు చేరుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మహిళా సంఘాల సభ్యులు ర్యాలీ నిర్వహించి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు.

'చవితి'కి సిద్ధమైన గణనాథులు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణేశ్ విగ్రహాలు

● మంటపాల ఏర్పాటులో యువకులు నిమగ్నం

ఝరాసంగం: 25వ తేదీన జరపుకునే వినాయక చవితికి విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. హిందువులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక నవరాత్రి ఉత్సవాలకు తయారీదారులు విగ్రహాల తయారీలో మునిగిపోయారు. తయారు చేసిన విగ్రహాలకు రంగులను వేస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలపై యువతతో పాటు సీనియర్ సిటిజన్లకు భక్తిభావం పెరగడంతో వాడవాడలా వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం విగ్రహాల తయారీకి వాడే ముడిపదార్థాల ధరలు పెరిగాయని, దీంతో విగ్రహాల ధరలు కూడా పెంచాల్సి వస్తుందని నిర్వాహకులు అంటున్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు ఇంకా ఆరు రోజులే మిగిలి ఉండడంతో ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు మంటపాల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. గణేశ్ ఉత్సవాలను గ్రామాల్లో ఐదు రోజుల నుంచి 11రోజుల వరకు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. వినాయక మంటపాలను వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. ఉత్సవాల ఖర్చు కోసం కొంతమంది చందాలను చేయడం, మరి కొంత మంది స్వతహాగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకీ సంగమేశ్వరస్వామి ఆలయం ఎదుటి భాగంలో నాలుగైదు సంవత్సరాల నుంచి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. రాజస్థాన్ నుంచి ఝరాసంగానికి వలస వచ్చి ఇక్కడే స్థిరపడి విగ్రహాలను తయారు చేసి అమ్మకాలను జరుపుతున్నారు. రూ. 2,000-20,000 వరకు గణేశ్ విగ్రహాలు ఉన్నట్లు తయారీదారులు పేర్కొన్నారు. గతంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైతే విగ్రహాలను తీసుకు రావడానికి హైదరాబాద్, జహీరాబాద్ పట్టణాలకు వెళ్లి యువత కొనుగోలు చేసుకుని వచ్చేవారు. విగ్రహాలను వాహనాల్లో తీసుకుని రావాలంటే అప్పట్లో అధికంగా ఖర్చు అయ్యేది. ప్రస్తుతం స్థానికంగా విగ్రహాలు లభించడంతో రవాణాఖర్చు తగ్గడంతో పాటుగా తక్కువ ధరకు గణేశ్ విగ్రహాలు లభిస్తున్నాయి.

వ్యాపారం బాగా జరిగితేనే లాభం



గత నాలుగైదు నెలల నుంచి గణేశ్ విగ్రహాలను తయారు చేయడంలో నిమగ్నమయారు. విగ్రహాలు తయారు చేసేందుకు అవసరమయ్యే ముడిపదార్థాలను హైదరాబాద్ పట్టణం నుంచి కొనుగోలు చేసుకుని వస్తున్నాం. ఈ సంవత్సరం ముడి సరుకుల ధర మార్కెట్‌లో అధికంగా ఉంది. తయారు చేసిన విగ్రహాలు పూర్తిస్థాయిలో అమ్మితేనే లాభం వస్తుంది.

-రమేశ్, గణేశ్ విగ్రహ తయారీదారుడు

'ఎంఆర్ వ్యాక్సిన్‌తో రోగాలు దూరం'



బర్దీపూర్ పాఠశాలలో విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

ఝరాసంగం: 9 నెలల నుంచి 15సంవత్సరాల పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించడంతో తట్టు, రుబెల్లా వ్యాధులు దరిచేరవని బర్దీపూర్ గ్రామ సర్పంచ్ జ్యోతివేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వైద్య సిబ్బంది తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ వ్యాక్సిన్‌తో రెండు రోగాలు రాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సుదర్శన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి ప్రభాకర్, గ్రామస్థులు రత్నం, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కోహీర్‌లో

కోహీర్: మండల కేంద్రమైన కోహీర్‌తో పాటు దిగ్వాల్, బడంపేట, ఖానాపూర్, చింతల్‌ఘట్, పైడిగుమ్మల్‌తండా, వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి, రాజనెల్లి, మాచిరెడ్డిపల్లి, గొటిగార్‌పల్లి, పిచేరాగడి గ్రామాల్లో 1,186మంది పిల్లలకు శనివారం తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను వేసినట్లు దిగ్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శ్రీధర్ తెలిపారు. ఈ నెల 21న కోహీర్, మాచిరెడ్డిపల్లి, పర్శపల్లి, సజ్జాపూర్, కొత్తూర్(కె) గ్రామాల్లో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు.

న్యాల్‌కల్‌లో

న్యాల్‌కల్: న్యాల్‌కల్‌లోని శ్రీవిజేత పాఠశాలలో శనివారం న్యాల్‌కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9నెలల నుంచి 15సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతుశీల, వైద్య సిబ్బంది సంతోషమ్మ, శారద, గోపి, ఉపాధ్యాయులు ప్రియాంక, కుమార్, జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

రాయికోడ్‌లో

రాయికోడ్: మమ్మదాపూర్ గ్రామంలో శనివారం తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను పాఠశాలల్లోని విద్యార్థులకు వైద్య సిబ్బంది వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాజీ అధ్యక్షుడు శారదబాయిబస్వరాజ్‌పాటిల్ మాట్లాడుతూ 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలందరికి తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను విధిగా వేయించాలని పిల్లల తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ వ్యాక్సిన్ వేయడం వల్ల వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు రాజారాంపాటిల్, మారుతిరావుపాటిల్, నాగేందర్‌పాటిల్, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో చిరుజల్లులు

న్యాల్‌కల్: మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండల పరిధిలోని ముంగి, హద్నూర్, చినిగేపల్లి, గంగ్వార్, మామిడ్గి, మెటల్‌కుంట, మిర్జాపూర్(బి), రేజింతల్, డప్పూర్, వడ్డి తదితర గ్రామాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది.

రాయికోడ్‌లో

రాయికోడ్: మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు చిరుజల్లుల వర్షం కురిసింది. రైతులు తమ పత్తి పొలాలకు ఇప్పటికే రసాయనిక ఎరువులను వేసుకోవడం పూర్తయింది. ఈ చిరుజల్లులు కురవడంతో రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది. మండలంలో ప్రధానంగా పత్తిపంటను సాగు చేస్తున్నారు.

ఘనంగా తేనెటీగల దినోత్సవం



తేనెటీగలను పెంచే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జహీరాబాద్: ప్రపంచ తేనెటీగల దినోత్సవాన్ని శనివారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఖాసీంపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శైలజ, భార్గవి, విఠల్‌లు పాల్గొని తేనెటీగల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. పొలంలో తేనెటీగలను ఎలా పెంచాలి, తేనెటీగలు పెంచడంతో కలిగే ప్రయోజనం తదితరం గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, రైతులు పాల్గొన్నారు.

'సృజనాత్మకత అంతర్జాతీయస్థాయికి దోహదపడుతుంది'

జహీరాబాద్: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకత జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరడానికి దోహదపడుతుందని ఎన్ఎస్ఎస్ రాష్ట్ర లయజన్ అధికారి సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆచార్య, వశిష్ట డిగ్రీ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులకు పరిమితం కాకూడదన్నారు. సామాజిక సేవ, దేశ సేవ కార్యక్రమాల్లో పాల్గొంటే బాహ్య ప్రపంచంపై అవగాహన పెరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకత బయటపడుతుందన్నారు. విద్యార్థులు వాట్సాప్, ఫేస్ బుక్, ఇంటర్నట్ పేరుతో తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోరాదన్నారు. చదువుకు మొదటి ప్రాధాన్యమివ్వాలన్నారు. సామాజిక కార్యక్రమాలు చేపట్టడానికి ఎన్ఎస్ఎస్ శిబిరాలు తోడ్పాటునందిస్తాయన్నారు.

విద్యార్థులను ఆయా కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు ఎన్ఎస్ఎస్‌కు పరిచయం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో వశిష్ట కళాశాల డైరెక్టర్లు సంజీవరావు, చంద్రకాంత్, ప్రిన్సిపాల్ సిద్దారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మారుతిరావు, ఆచార్య కళాశాల ప్రిన్సిపాల్ చింతల హరికుమార్, ప్రోగ్రాం అధికారి వెంకట్‌రాంరెడ్డి, ప్రవీణ్‌కుమార్, నవీన్, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ సత్యనారాయణకు అవార్డు ప్రదానం



ఎంపీ కవిత నుంచి అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ

రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో సంగారెడ్డి జిల్లా ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ ఎం.సత్యనారాయణ ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా ఎంపికైన విషయం తెలిసిందే. ఈ మేరకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం ఆయన ఎంపీ కవిత చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక, భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో నిర్వహించిన పోటీల్లో ఆయన ఫొటో బహుమతికి ఎంపికైంది.

వర్షం.. సంబురం



అక్కన్నపేట మండలం చౌటపల్లిలో నీట మునిగిన వరి పైరు

సిద్దిపేట రూరల్/అక్కన్నపేట/హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లాలో శనివారం పలుచోట్ల కురిసిన వర్షం చాలామంది రైతులకు ఉరటనిచ్చింది. కొన్నిచోట్ల మాత్రం పంటలు నీటమునిగాయి. సిద్దిపేట మండలంలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు 6.02మీ.మీ వర్షం కురిసింది. అక్కన్నపేట మండలంలో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో వరి, పత్తి పంటలు నీట మునిగాయి. పలు కుంటలు, చెరువుల్లోకి వరద నీరు వచ్చి చేరింది. హుస్నాబాద్ మండలంలో ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. హుస్నాబాద్‌లోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. పట్టణంలోని హన్మకొండ ప్రధాన రహదారి చెరువును తలపించింది. వాహన రాకపోకలు నిలిచిపోయాయి.



జలమయమైన హుస్నాబాద్ పట్టణంలోని హన్మకొండ ప్రధాన రహదారి



వర్షంలో రోడ్డుపై వెళ్తున్న మహిళలు



సిద్దిపేట రైతు బజారులో గొడుగుల సాయంతో వచ్చిన వినియోగదారులు







1. అంతర్జాతీయ తెలుగు మహాసభలో ప్రదర్శన ఇస్తున్న దేవదాసు కళాబృందం (ఫైల్)

2. మంత్రి హరీశ్‌రావుతో దేవదాసు కళాబృందం (ఫైల్)

3. దేవదాసును ప్రశంసిస్తున్న సినారే (ఫైల్)

జాంబవంతుడి వారసత్వం..

యక్షగానానికి ప్రాణం

యక్షగానం అంటే ఆయనకు ప్రాణం. తండ్రి కళను బతికించాలనేది ఆయన కల. అది నేరవేర్చుకున్నాడు. హార్మోనియం మోగిస్తూ.. తబలా వాయిస్తూ.. తాళాలు కొట్టడం ఆయనకు మహా ఇష్టం. వారసత్వంగా వచ్చిన కళలో చిన్నప్పుడే అరంగేట్రం చేసి అందరి అభిమానాలు చూరగొన్నాడు. బాల్యంలో ప్రహ్లాదుడిగా, శిరియాలుడిగా, లవకుశలుగా అదరగొట్టేవాడు. తర్వాత రావణుడు, మైరావణుడు, అభిమన్యుడు, నారదుడి వంటి వైవిధ్యమైన పాత్రల్లో జీవించాడు. ఆయన నాటకాలు చూసిన వారి గుండెల్లో పదిలమైన స్థానం సంపాదించుకున్నాడు. యక్షగాన కళకు జీవం పోస్తున్న ఆ కళాకారుడే పిల్లుట్ల దేవదాసు. తెలంగాణ సంప్రదాయ కళల్లో ఒకటైన యక్షగానానికి నేటికీ జీవం పోస్తూనే ఉన్నాడు. చిందుకళాకారుల్లో తనకుంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ పథకాలను తన కళతో ప్రచారం చేస్తున్నాడు. ఈ కళ గురించి ఎన్నో ఆసక్తికరమైన విషయాలు దేవాదాసు మాటల్లోనే..

- సిద్దిపేట రూరల్





- పిల్లుట్ల దేవదాసు, యక్షగాన కళాకారుడు

మా జాతిని చిందుకళాకారులుగా పిలుస్తారు. అప్పట్లో ముఖానికి రంగులు వేసుకుంటూ, వేషాలు వేస్తూ రంగస్థలంపై విభిన్న పాత్రలకు జీవం పోసేవాళ్లం. ప్రేక్షకుల మనసులు దోచుకుంటూ చిందు కళను ప్రదర్శించాం. రాత్రి పూట వీధుల్లో కళాప్రదర్శనలు ఇవ్వడం మా వంశస్తుల ఆనవాయితీ. ఇంకా అలానే కొనసాగుతూనే ఉంది. గ్రామ ప్రజలు ఇచ్చే సంభావన (ఆర్థిక సాయం, ధాన్యం)తో బతుకు వెళ్లదీసుకునేవాళ్లం. శశిరేఖా పరిణయం, వల్లీరాణి, సత్యాహరిశ్చంద్ర, సతీ అనసూయలాంటి సాంఘిక పౌరాణిక నాటకాలను యక్షగానం ద్వారా ప్రదర్శించేవాళ్లం. ప్రతిపాత్రకు జీవం పోసేవాళ్లం. చూసే వాళ్ల నుంచి ప్రశంసలు పొందేవాళ్లం. నా చిన్నప్పుడు నాటకాలు వేసినప్పుడు ప్రజలు ఎంతగానో ఇష్టపడి చూసేవారు. ఈ రోజుల్లో అందరూ టీవీ సీరియల్స్‌కు అలవాటు పడ్డారు. ప్రస్తుతం యక్షగానం ప్రదర్శిస్తే ఆ నాటి వారు తప్ప నేటి యువత చూస్తారనుకోవటం భ్రమే.

మా నాన్న గురించి అందరికీ తెలుసు

సిద్దిపేట పట్టణ పరిధిలోని ఇమాంబాద్ గ్రామానికి చెందిన పిల్లుట్ల అబ్బసాయిలు అంటే సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ జిల్లాలో తెలియని వారుండరు. ఆయనే మా నాన్న. అప్పట్లో వీధి నాటకాలల్లో మేటేశం వేయాలన్నా, ఆ వేశానికి తగ్గ పాటలు, పద్యాలు చెప్పడం, గంభీరమైన గొంతుతో మాట్లాడటం మా నాన్నకే సాధ్యం. అనేక సందర్భాల్లో ఇతర జిల్లాల్లోకి వెళ్లి ఇతరుల నాటకాల్లో అబ్బసాయిలు రంగస్థలంపై నటించిన సంఘటనలున్నాయి. పిల్లుట్ల లక్ష్మి - అబ్బసాయిలు దంపతులకు మేము ఎనిమిది మంది సంతానం. 1970లో నేను మొదటి సంతానంగా జన్మించాను. పెద్ద కుమారుడిని కావడంతో తండ్రి బాటనే ఎంచుకున్నాను. అదే గ్రామంలో ఐదోతరగతి వరకు, సిద్దిపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదో తరగతి వరకు చదివాను. చదువుకుంటున్నప్పుడే మా నాన్న వేసే నాటకాలల్లో తాళాలు, తబలా, హార్మోనియం వాయించేవాడిని. నాటకాలపై నాకున్న ఆసక్తిని గమనించిన మా నాన్న తెల్లవారుజామున 4గంటలకే లేపి పాటలు, పద్యాలు కంఠస్తం చేయించే వారు. వీధి నాటకాల్లో ప్రహ్లాదుడు, శిరియాలుడు, లవకుశులు వంటి పాత్రలు పోశించాను. తదనంతరం ప్రధాన పాత్రలు రావణుడు, మైరావణుడు, అభిమన్యుడు, నారదుడు వంటి మేటి వేశాలు వేసి ప్రజల మెప్పు పొందాను. నేను వేశంతో ప్రదర్శన ఇచ్చినప్పుడు ప్రజల నుంచి వచ్చిన ఆదరణ, అభిమానం చూశాక నాన్నగారి సంప్రదాయ(కుల వృత్తి) కళను బతికించాలనే తపన నాలో రేకెత్తింది.

- చిన్నతనం నుంచే చిందు యక్షగానంలో రాణిస్తున్న పిల్లుట్ల దేవదాసు
- తండ్రి అబ్బసాయిలే ఆదర్శం
- సుమారు 20 వేలకు పైగా నాటకాల ప్రదర్శన
- మైరావణుడు పాత్ర ఆయనకెంతో ఇష్టం
- పలు అవార్డులతో ప్రముఖుల సత్కారం
- అనేక రాష్ట్రాల్లో ప్రదర్శనలు
- తెలంగాణ ఉద్యమంలో కళల ద్వారా తనవంతు సాయం
- యక్షగానానికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ఇప్పటికీ కృషి

అన్ని వర్గాల నుంచి ఆదరణ

మేము దళిత వాడలతో పాటు అంతటా యక్షగాన ప్రదర్శనలు ఇచ్చేవాళ్లం. నా చిన్నప్పటి నుంచి ఏ గ్రామంలో నాటకం వేసినా గ్రామంలోని కచ్చీరు (గ్రామ పంచాయతీ వద్ద)కాడనే ఆడెటోళ్లం. దళితుల ఇంట్లో ఏదైనా శుభాకార్యాలు ఉన్నప్పుడు వారు ప్రత్యేకంగా నాటకం ఆడమని చెప్పేవారు. అలా ఎక్కువగా మేము నాటకాలు దళితవాడల్లో వేసేవాళ్లం. అలా అని కేవలం ఆ వాడలకే మేము పరిమితం కాలేదు. మా నాటకాలకు అంతటా సంపూర్ణ మద్దతు లభించింది. అన్ని కులాల వారు అధిక సంఖ్యలో వచ్చి నాటకాలు తిలకించేవారు. మిగతా కళారూపాలతో పోలిస్తే యక్షగానానికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఇది గ్రేడ్‌వన్‌లో ఉంది. జాంబవంతుని వారసత్వంగా వచ్చిన కళ ఇది. నాటకాల నుంచి సినిమాలు వచ్చినట్లుగా.. యక్షగానం నుంచే బుర్ర కథ, ఒగ్గు కథ, హరి కథలు పుట్టుకొచ్చాయి. కొత్తగా యక్షగాన కళ నేర్చుకోవాలంటే అక్షర జ్ఞానం ఉండాలి. కళపై అభిమానం ఉండాలి. ఆసక్తి ఉండాలి. తెలంగాణ ప్రభుత్వం కళలు, కళాకారులను బాగా ప్రోత్సహిస్తోంది. కళాకారులను గుర్తించి ఉద్యోగం ఇచ్చింది. సాంస్కృతిక సారధిలో భాగంగా యక్షగాన కళాకారుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15మందికి ఉద్యోగం వచ్చింది. ఈ విషయంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, సాంస్కృతి సారధి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, దేశపతి శ్రీనివాసులకు నా కృతజ్ఞతలు. యక్షగానానికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. తెలుగు విశ్వవిద్యాలయంలో యక్షగానం శిక్షణ తరగతులు నిర్వహించేందుకు పాటుపడుతోంది. భవిష్యత్తులో యక్షగానం ఓ కొత్త కళగా, ఆసక్తికరంగా ఉంటుందని నా వ్యక్తిగత అభిప్రాయం.

ఎల్లలు దాటిన ప్రదర్శనలు

యక్షగాన ప్రదర్శనలను తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడులోని మద్రాసు, మహారాష్ట్రలోని నాగ్‌పూర్, ముంబై, రాజస్థాన్, హరియాణ, భూపాల్ తదితర ప్రాంతాల్లో ప్రదర్శనలిచ్చారు. తిరుపతిలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలల్లో యక్షగాన కళాప్రదర్శన ఇచ్చాను. కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కళా ప్రదర్శనలల్లో నేను ప్రదర్శించిన యక్షగానానికి మొదటి బహుమతితో పాటు రూ.10 వేల రివార్డు దక్కింది.

రసమయి బాలకిషన్‌తో

1990లో వయోజన విద్యపై అప్పటి ప్రభుత్వం మంజీర అక్షర ప్రభ అనే పథకాన్ని ప్రవేశ పెట్టింది. అప్పటికే జానపద కళాకారునిగా గుర్తింపు పొందిన ఏర్పుల బాలకిషన్ (ప్రస్తుతం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్) ఏర్పాటు చేసిన రసమయి జానపద కళా సంస్థలో చేరి సుమారు పది సంవత్సరాల పాటు పని చేశా. అనంతరం మేమే స్వయంగా శ్రీసత్య కళా నాట్యమండలిని ఏర్పాటు చేసుకున్నాం. ఉమ్మడి మెదక్ జిల్లా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై యక్షగానం ద్వారా ప్రచారం చేపట్టేవాళ్లం.

ఉత్తమ జానపద కళాకారుడిగా

గ్రామాల్లో యక్షగానం ద్వారా ప్రదర్శనలిస్తున్నప్పుడే దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియాలో కార్యక్రమాలు చేశాను. అప్పటి రాష్ట్ర రవాణ శాఖ మంత్రి (ప్రస్తుత ముఖ్యమంత్రి) కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా ఉత్తమ జానపద కళాకారుడిగా అవార్డు పొందాను. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన యక్షగాన కళ ప్రదర్శకుగాను హరిప్రియ రంగరాజన్ చేతుల మీదుగా 'పల్లె సుద్దులు' అవార్డు పొందాను. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గీతారెడ్డి, మంత్రి తన్నీరు హరీశ్‌రావుల చేతుల మీదుగా ఉత్తమ జానపద కళాకారుడిగా అవార్డు పొందాను. సాంస్కృతిక శాఖ రాష్ట్ర డైరెక్టర్లు కేవీ రమణాచారి, అర్జా శ్రీకాంత్, కవితప్రసాద్, ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు లతకృష్ణారావు, బూర వెంకటేశం, దినకర్‌బాబు, స్మితసబర్వాల్ తదితరుల చేతుల మీదుగా అవార్డులు, సన్మానాలు పొందాను.

నా కల నేరింది

మా నాన్న గర్వపడేలా నేను చిందు కళా యక్షగానాన్ని ప్రదర్శించాలనుకున్నాను. ఆ కల నెరవేరింది. నేను సమాజంలో కళాకారునిగా ఎదగడానికి అప్పటి జానపద కళాకారులు ఎస్.ప్రభాకర్, రసమయి బాలకిషన్, చీకోటి కృష్ణన్న, కళా రాజేశ్ తదితరులు నాకు సహకరించారు. వారిని ఎప్పటికీ మర్చిపోను. తెలంగాణ ప్రభుత్వం యక్షగాన కళాకారులను గుర్తించి ప్రత్యేక సంక్షేమ పథకాలు అంంచాలి.

20 వేలకు పైగా నాటకాలు ప్రదర్శించా

యక్షగానం నేర్చుకుంటే భవిష్యత్ ఎలా ఉంటుందనేది మొదట నాకు తెలియదు. నాన్న వెంట వెళ్లి వేశాలు వేశాను. నా చిన్నప్పటి నుంచి సుమారు 20వేలకు పైగా నాటకాలు ప్రదర్శించి ఉంటాను. నాకు బాగా నచ్చిన నాటకం చిరుతోండ. ఇక నాకు బాగా నచ్చిన పాత్ర భానసూరవధలో భనాసూరుడు. నేను బాగా పాపులర్ అయిన నాటకం, పాత్ర విషయానికొస్తే..మైరావణుడు. భానసూరవధ నాటకంలోని భానసూరుని పాత్రకు రవీంద్ర భారతిలో మొట్ట మొదటిసారి అవార్డు వచ్చింది. అలాగే మా బృందంలో నాతో పాటు మా తమ్ముడు చిరంజీవికి, బృందంలోని చంద్రమౌళి, వెంకటయ్య, కిష్టయ్య, భుజంగంలకు పలు అవార్డులు వచ్చాయి. ఒక నాటకం వేయలంటే కనీసం 12మంది సభ్యులు ఉండాల్సిందే. నా చిన్ననాటి తనంలో వేరే పని చేసేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు నాటకాలు వేసే వారు ఇతర కూలీ పనికి వెళ్లాల్సి వస్తోంది. చాలామంది కళాకారులు దినసరి కూలీలుగా పనిచేస్తు కుంటుంబాన్ని పోషించుకుంటున్నారు. నాకు పెళ్లయ్యాక కూడా నాటకాలు వేసి ఉపాధి పొందాను. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నందుకుగాను స్వరాష్ట్రం ఏర్పాటు అయ్యాక సాంస్కృతిక సారధిలో ఉద్యోగం ఇచ్చారు. ఇప్పుడిప్పుడే కుటుంబం కుదురుకుటుంది.



యక్షగాన ప్రదర్శనలో దేవదాసు బృందం

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచార కర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

చత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో చత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్స్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయామ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.



రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: • ట్రే డ్రయ్యర్ • రోస్టర్ • ఫ్రయ్యింగ్ పాన్ • కోటింగ్ పాన్ • ప్యాకింగ్ మిషన్ • తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: • జీడిపప్పు • వేరుశనగ గింజలు • డ్రై బఠాణీలు • వంట నూనె • ఉప్పు • మసాలా దినుసులు • ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ • అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\dfrac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
   (5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
   (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. $-676.76+1237+897.34-?=1294.25$
   (1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
   (5) None of these

5. $\dfrac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\dfrac{85\times240\times750}{51\times8\times100}+\dfrac{800\times289}{17\times25}=?$
   (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
   (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
   (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
   (1) 42% (2) 41% (3) 40% (4) 39%
   (5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
   (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
    (1) 47% (2) 54% (3) 57% (4) 50%
    (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
    (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
    (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
    (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
    (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
    (1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
    (1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
    (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
    (4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
    (1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
    (5) None of these

Answers With Explanation

(1-5) :

1. (3) $\dfrac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   $\Rightarrow \dfrac{66\times\sqrt{?}}{78}=11$
   $\Rightarrow \sqrt{?}=\dfrac{78\times11}{66}=13$
   $\therefore$? = 169

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   $=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
   $=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
   $=\frac{117+9-80}{26}$
   $=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
   $=(21\times207\times7)\div(196\times23)$
   $=\dfrac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) $-676.76+1237+897.34-?=1294.25$
   $\Rightarrow 1457.58-?=1294.25$
   $\Rightarrow ?=1457.58-1294.25$
   $=163.33$

5. (4) $\dfrac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\dfrac{85\times240\times750}{51\times8\times100}+\dfrac{800\times289}{17\times25}$
   $=\dfrac{(110+64+16)^2}{100}+375+544$
   $=\dfrac{36100}{100}+919$
   $=919+361=1280$

(6-10) :

6. (3) Required total
   $=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
   $=105+60+28+29+57+109$
   $=388$

7. (4) Required average
   $=\dfrac{50}{5\times100}\times(52+56+70+64+48)$
   $=\frac{1}{10}\times290$
   $=29$

8. (2) Required percentage (%)
   $=\left[\dfrac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
   $=\left(\frac{27}{66}\times100\right)\%$
   $=40.90\%\approx41\%$

9. (5) Required difference
   $=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
   $=(26+114)-(28+72)$
   $=140-100=40$

10. (4) Total marks obtained by Poonam
    $=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
    $=84+48+24+23+53+105$
    $=337$
    $\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
    $=50.29\%$
    $\approx50\%$

(11-15) :

11. (2) The number series is as follows:
    3 × 2 + 5 = 11
    11 × 3 – 6 = **27**
    27 × 4 + 7 = 115
    115 × 5 – 8 = 567
    567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
    326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
    219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
    90.125 ÷ 3.5 + 3.5 = 29.25
    29.25 ÷ 4.5 + 4.5 = 11
    11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
    5 × 4 + 3 = 23
    7 × 3 + 3 = 24
    9 × 2 + 3 = **21**
    11 × 1 + 3 = 14


14. (5) The number series is as follows :
    $19+2\times2^3=35$
    $35+2\times3^3=89$
    $89+2\times4^3=217$
    $217+2\times5^3=$ **467**
    $467+2\times6^3=899$

15. (3) The number series is as follows:
    19 29 47 77 125 **200**
    +10 +18 +30 +48 +75
    +8 +12 +18 +27
    ×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe = x
    $\therefore$ No. of empty pipe = $8-x$
    ATQ, $\dfrac{8-x}{6}-\dfrac{x}{8}=\dfrac{1}{6}$
    $\Rightarrow \dfrac{4(8-x)-3x}{24}=\dfrac{1}{6}$
    $\Rightarrow 32-4x-3x=4$
    $\Rightarrow 7x=28$
    $\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
    In 10 sec, it will cover $10x$ cm.
    $\therefore$ Distance covered by the smaller wheel in one revolution
    $=2\times\frac{22}{7}\times3.5=22$ cm
    $\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
    $=\dfrac{10x}{22}=\dfrac{5x}{11}$ .... (i)
    Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
    $\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec = $\dfrac{1980-10x}{44}$ ....(ii)
    ATQ,
    $\dfrac{5x}{11}=\dfrac{1980-10x}{44}$
    $\Rightarrow 20x+10x=1980$
    $\Rightarrow 30x=1980$
    $\Rightarrow x=\dfrac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబీఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబీఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబీఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society



తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..



మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?





జవాబులు

చెప్పగలరా? : ఉడత

జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి


జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ - కరీంనగర్
ఎస్2 - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

బాధ్యతాయుతంగా మొక్కలను నాటాలి

- సీఐడీ అదనపు డీజీపీ గోపీసింగ్
- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

సమావేశంలో మాట్లాడుతున్న సీఐడీ అదనపు డీజీపీ గోపీసింగ్



కంది: భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలను నాటాలని సీఐడీ అదనపు డీజీపీ గోపిసింగ్ కోరారు. మొక్కలను నాటి పనైపోయిందనుకోకుండా వాటిని కన్నబిడ్డల్లాగా ప్రేమతో రక్షించాలన్నారు. మండల పరిధిలోని చేర్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సీఐడీ సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోపీసింగ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కాలుష్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మొక్కలను తప్పనిసరిగా పెంచాలన్నారు. హరితహారం అంటే ఒక పండగలాంటిదని, ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని సూచించారు. కొన్ని దేశాల్లో ఆక్సిజన్‌ను కొనుక్కునే పరిస్థితులు తలెత్తాయన్నారు. గతేడాదిలో తమ శాఖ ద్వారా 80 లక్షల మొక్కలను నాటితే ఈ సారి కోటి మొక్కల పెంపకానికి సిద్ధమయ్యామన్నారు. పిల్లలు చదువుతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలని గోపీసింగ్ తెలిపారు. సీఐడీ జిల్లా సూపరింటెండెంట్ ప్రకాశ్‌జాదవ్ మాట్లాడుతూ తమ శాఖ తరఫున మొక్కలను నాటి సమాజంలో చెట్ల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది సంగారెడ్డి శాఖ తరఫున పాఠశాలలను ఎంచుకుని మొక్కలను నాటుతున్నామని, ఈ సారి చేర్యాల పాఠశాలలో 300 మొక్కలను నాటుతున్నామని వెల్లడించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన

ప్రజలను చైతన్యపరిచేందుకుగాను చేర్యాల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో అలరించాయి. స్వప్న బృందం వారు ఇచ్చిన నృత్య ప్రదర్శనలో చెట్ల వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఇదిలా ఉంటే మహిళా క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్‌కిట్‌ను బహూకరించగా, వాలీబాల్ కిట్‌లను సైతం బాలురకు అందజేశారు. అనంతరం గోపిసింగ్ పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి వాటిని ఎలా సంరక్షించాలో వివరించారు. కార్యక్రమంలో సీఐడీ విభాగం డీఎస్పీలు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, శిరీష, జిల్లా సైన్స్ అధికారి విజయ్‌కుమార్, మండల విద్యాధికారి వెంకటనర్సింలు, సర్పంచ్ చంద్రకళ, రాములు, ఎంపీటీసీ కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు రాములు, మదన్‌మోహన్‌రావు, సంజీవులు, నర్సింలు, నాగేందర్, స్వప్న, నిర్మల, మాణిక్యం, శోభ, విజయలక్ష్మి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన





మొక్కను నాటుతున్న గోపీసింగ్



స్వామి వారికి మహా కుంభాభిషేకం చేస్తున్న పురోహితులు

వైభవంగా మహాకుంభాభిషేకం

సంగారెడ్డి అర్బన్: పట్టణంలోని వినాయక్‌సాగర్ చెరువుకట్ట పక్కన ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి విగ్రహానికి శనివారం వైభవంగా మహాకుంభాభిషేకం నిర్వహించారు. విగ్రహాన్ని ప్రతిష్ఠించి 12 సంవత్సరాలు (పుష్కరం) పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే శ్రావణమాసం చివరి శనివారం కావడంతో ఆలయ కమిటీ సమక్షంలో స్వామివారికి మహాకుంభాభిషేక మహోత్సవం నిర్వహించారు. నవరత్నాలయ దేవస్థాన ప్రధాన అర్చకులు రాఘవేంద్రజోషి పర్యవేక్షణలో ప్రకాశ్ గురుస్వామి, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, హిందూవాహిని సమష్టి నిర్వహణలో కార్యక్రమం జరిగింది.



శనిశక్తిధామంలో ప్రత్యేక పూజలు

- ఆలయానికి పోటెత్తిన భక్తులు

సంగారెడ్డి రూరల్: "మా దోషాలను తొలగించు శనీశ్వర స్వామి" అంటూ భక్తులు శనిదేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. కంది మండలం ఎర్దనూర్ గ్రామ శివారులోని శనిశక్తిధామంలో శనివారం శ్రావణమాసంలో చివరి శనివారం శనిత్రయోదశి సందర్భంగా ఆలయంలో సుధీర్‌సింగ్, శక్తిసింగ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ రోజు పునర్వసు నక్షత్రం సర్వార్థ సిద్ధియోగం, అమృతసిద్ధయోగం, శనిప్రదోషపూజ, మాసశివరాత్రి అన్ని కలిసిన అరుదైన పవిత్రమైన రోజని వారు తెలిపారు. ఇందులో భాగంగా స్వామివారికి అఖండ జ్యోతి, మహాయాగం, తైలాభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి కర్నాటక, మహారాష్ట్ర, నాసిక్, సంగారెడ్డి, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శనిదేవుడికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాద వితరణ అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజుసింగ్, శంకర్, కృష్ణ, బైరాగిరెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



శనిశక్తిధామంలో యాగం నిర్వహిస్తున్న పురోహితులు

జిల్లాకు రూ.2.81 కోట్లు

- 2016-17కి గాను ఎంఎంకేఎస్‌వై పథకం కింద 11 గ్రామాల ఎంపిక... 2017-18కి 13 ఎంపిక

సంగారెడ్డి టౌన్: ప్రధాన మంత్రి కృషి సంచాయ్ యోజన (పీఎంకేఎస్‌వై) పథకం కింద జిల్లాకు రూ.2.81 కోట్లు విడుదలయ్యాయి. తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. 2016-17 నుంచి 2021-22 సంవత్సరం వరకు పంచవర్ష ప్రణాళికలో భాగంగా రెండు సంవత్సరాలకు ఈ నిధులు విడుదలయ్యాయి. 2016-17 సంవత్సరానికిగాను రూ.1.29 కోట్లు 2017-18 సంవత్సరానికి రూ.1.52. కోట్లు విడుదలయ్యాయి. ఇందులో 2016-17లో 11 గ్రామాలు, 2017-18లో 18 గ్రామాలను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన గ్రామాల్లో నిధులతో పొలాల వద్ద ఇంకుడుగుంతలు, ఫాంపాండ్లు, రాతికట్టడాలు, ఊటచెరువులు, నీటి పైపులు, సబ్‌మెర్సిబుల్ మోటార్లు తదితర పనులను చేపట్టనున్నారు. ఈ నిధులను 30 శాతం మహిళా రైతులకు, 16 శాతం ఎస్సీలు, 8 శాతం ఎస్టీలకు, 46 శాతం నిధులను ఇతర రైతులకు వర్తింపజేసేలా ప్రణాళికలు రూపొందించారు. కాగా, 2016-17 సంవత్సరానికి విడుదలైన రూ.1.29 కోట్లతో జిన్నారం మండలం సోల్కపల్లి, పటాన్‌చెరు మండలం ఐనోల్, కొండాపూర్ మండలం మాందాపూర్, కంది మండలం కలివేముల, నాగుల్ గిద్ద మండలం గూడూర్, మొగుడంపల్లి జహీరాబాద్, మునిపల్లి మండలం బొడిషెట్‌పల్లి, కోహీర్ మండలం సజ్జాపూర్, రాయికోడ్ మండలం హుస్నాబాద్, ఝరాసంగం మండలంలోని ఈదులపల్లి గ్రామాల్లోని పొలాల్లో పనులను చేపట్టనున్నారు. కాగా 2017-18 సంవత్సరానికి విడుదలైన రూ.1.52 కోట్లతో జిన్నారం మండలం ఊట్ల, పటాన్‌చెరు మండలం చిన్న కంజర్ల, సంగారెడ్డి మండలం కొత్లాపూర్, మునిపల్లి మండలం చిన్నచెల్మడ, సదాశివపేట మండలం బొబ్బిలిగామ్, కొండాపూర్, జహీరాబాద్ మండల గోపన్‌పల్లి, ఝరాసంగం మండలం పొట్టిపల్లి, కంగ్టి మండలం బాన్సువాడ, సిర్గాపూర్ మండలం వంగదల్, మనూర్ మండలం ఎల్గోయి, కోహీర్ మండలం బడంపేట, న్యాల్‌కల్ మండలం డప్పూర్ గ్రామాల శివార్లలో పనులను చేపట్టనున్నారు. ఇందుకుకోసం ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రణాళికలు రూపొందించనున్నారు.

బస్సులోనూ గొడుగు తప్పదా!



బస్సులో గొడుగుతో ప్రయాణికుడు

మనూరు: నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు (ఏపీ 28జెడ్ 3593) శనివారం నారాయణఖేడ్ నుంచి జహీరాబాద్‌కు మధ్యాహ్నం బయలుదేరింది. భారీ వర్షం కురవడంతో బస్సు పైకప్పు నుంచి వర్షపు నీరు ఉరవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ దృశ్యం 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కింది. కాగా ఓ ప్రయాణికుడు మాత్రం తన వద్ద ఉన్న గొడుగును పట్టుకుని ప్రయాణించాడు.